06.07_Thur-Tharanam 1-8.qxd 7/5/2024 6:42 PM Page 1




www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
శనివారం జూలై 06, 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - గ్రీష్మ
ఋతువుఆషాఢ మాసం - శుక్ల పక్షం
తిథి:పాడ్యమి తె3.56 వరకువారం:శనివారం (స్థిరవాసరే)
నక్షత్రం:పునర్వసు తె5.09 వరకు యోగం:వ్యాఘాతం
తె3.53 వరకుకరణం:కింస్తుఘ్నం సా3.58 వరకు తదుపరి
బవ తె3.56 వరకువర్జ్యం:సా4.56 - 6.34
దుర్ముహూర్తము:ఉ5.34 - 7.17అమృతకాలం:రా2.42
- 4.19రాహుకాలం:ఉ9.00 - 10.30
యమగండ/కేతుకాలం:మ1.30 - 3.00
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 261 వైఎస్ఆర్/కడప శనివారం 06 జూలై 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 261 YSR/KADAPA Saturday, 06 July 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# జమ్ములో మొదలైన ఎలక్షన్ హీట్..

## అమర్‌నాథ్ యాత్ర తర్వాత ఎన్నికలు

ఢిల్లీ: జులై 05. (తరణం బ్యూరో) ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ము కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తులు ముమ్మరం చేస్తోంది. ఆగస్టు 19న అమర్‌నాథ్ యాత్ర ముగిసిన వెంటనే ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ప్రారంభం కానుందని సమాచారం.అలాగే జమ్ముతో పాటు దేశంలో అసెంబ్లీ పదవీ కాలం ముగియనున్న మరో మూడు రాష్ట్రాలకు కూడా ఒకేసారి ఎన్నికలు నిర్వహించే ఛాన్స్ ఉంది.గురువారం బీజేపీ అ�గ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. బీజేపీ జాతీయాధ్యక్షుడు, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా జమ్ములో పర్యటించారు. జమ్ము బీజేపీ అధ్యక్షుడు రవీందర్ రైనా, రాష్ట్రానికి చెందిన పార్టీ ఎంపీలు.. జితేంద్ర సింగ్, జుగల్ కిషోర్ శర్మ, ఇతర నేతలతో రెండు గంటలపాటు సమావేశం అయ్యారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా ఢిల్లీ పెద్దలు అక్కడి నేతలకు దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. అంతేకాదు.. ఒంటరిగానే ఎన్నికలకు వెళ్తున్నట్లు స్పష్టం చేశారు వాళ్లు. దీంతో జమ్ములోని మొత్తం 90 స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని స్పష్టత వచ్చింది. ఎన్నికలకు హడావిడి మొదలవుతుండడంతో.. రాబోయే రోజుల్లో బీజేపీ అగ్రనేతలంతా జమ్ముకు క్యూ కట్టే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతానికి సీఎం అభ్యర్థి ఎవరనేది బీజేపీ ప్రకటించలేదు. కానీ, రవీందర్ రైనా నేతృత్వంలోని రాష్ట్ర బీజేపీ నాయకత్వం కొనసాగుతుందని సంకేతాలు మాత్రం ఇచ్చింది. జమ్ము కశ్మీర్ శాసనసభ నవంబర్



2018లో రద్దు అయ్యింది. ఆగస్టు 2019లో రాష్ట్ర ప్రత్యేక హోదాను రద్దు చేసింది కేంద్రం. ఆపై రాష్ట్రం రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా (జమ్మూ కశ్మీర్, లఢక్) విడిపోయింది. ఇప్పుడు ఎన్నికలు నిర్వహించి జమ్ముకు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని కేంద్రం చెబుతోంది.

# కేంద్రమంత్రులతో సమావేశం సంతృప్తికరంగా సాగింది:

## చంద్రబాబు



ఢిల్లీ: జులై 05. (తరణం బ్యూరో)ఏపీ సీఎం చంద్రబాబు ఈరోజు కూడా ఢిల్లీలో బిజీగా గడిపారు. కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ లతో చంద్రబాబు సమావేశమయ్యారు.చంద్రబాబుతో సమావేశం తమకు ఆనందం కలిగించిందని కేంద్ర మంత్రులు సోషల్ మీడియాలో స్పందించగా, చంద్రబాబు కూడా వినమ్రంగా బదులిచ్చారు.కేంద్రమంత్రులతో సమావేశం సంతృప్తికరంగా సాగిందని తెలిపారు. వికసిత భారత్, వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఆలోచనలు పంచుకున్నామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణం కోసం కేంద్రం నుంచి సంపూర్ణ సహాయసహకారాలు లభ్యమవుతాయన్న నమ్మకం ఉందని స్పష్టం చేశారు.

# బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌కు భంగపాటు..

## ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘన విజయం

లండన్: జులై 05. (తరణం బ్యూరో)బ్రిటన్ ను 14 ఏళ్ల పాటు అప్రతిహతంగా ఏలిన కన్జర్వేటివ్ పార్టీకి ఈసారి భంగపాటు తప్పలేదు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను అనుగుణంగానే గురువారం ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో లేబర్ పార్టీ భారీ మెజార్టీతో విజయంతో విజయం సాధించింది.ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో లేబర్ పార్టీకి సంపూర్ణ ఆధిక్యం దక్కింది. ఈ పార్టీ మెజార్టీ మార్క్‌ను దాటి 360కి పైగా స్థానాలను సొంతం చేసుకోగా.. ప్రధాని రిషి సునాక్ ఎత్తృత్వంలోని కన్జర్వేటివ్ పార్టీ 80 సీట్లు దాటింది.బ్రిటన్ కాలమానం ప్రకారం గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ( ప్రారంభమైంది. రాత్రి 10 గంటలకు వరకు కొనసాగింది. దాదాపు 4.6 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. ఈ సారి 2019తో పోలిస్తే తక్కువ పోలింగ్ నమోదైనట్లు అధికారులు అంచనా వేశారు. క్రితం సారి 67 శాతం పోలింగ్ నమోదైంది. ఓటింగ్ పూర్తయిన వెంటనే ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వెలువడ్డాయి. కాసేపటికే కౌంటింగ్ ప్రారంభమైంది. ప్రస్తుతం లెక్కింపు కొనసాగుతోంది. భారత కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం 10 గంటల సమయానికి లేబర్ పార్టీ368 సీట్లు కైవసం చేసుకోగా.. కన్జర్వేటివ్ పార్టీ 87 స్థానాల్లో గెలుపొందింది.ఇంగ్లాండ్, స్కాట్లాండ్, వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్ వ్యాప్తంగా 650 స్థానాల్లో ఎన్నికలు జరిగాయి. అధికారం కోసం 326 సీట్లలో గెలుపొందాలి. రెండు ప్రధాన పార్టీలతో పాటు లిబరల్ డెమోక్రాట్లు, గ్రీన్ పార్టీ, స్కాటిష్ నేషనల్ పార్టీ, ఎస్‌డీఎల్‌పీ, డెమోక్రాటిక్ యూనియనిస్ట్ పార్టీ, షిన్ ఫీన్, ప్లయిడ్ కమ్రి, వర్కర్స్ పార్టీ, యాంటీ ఇమ్మిగ్రేషన్ రిఫార్మ్ పార్టీతో పాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలో ఉన్నారు.కన్జర్వేటివ్ పార్టీ నేత, భారత సంతతికి చెందిన ప్రధాని రిషి సునాక్ రాజకీయ



భవితవ్యాన్ని తేల్చే సార్వత్రిక ఎన్నికలుగా వీటిని రాజకీయ పండితులు విశ్లేషించారు. లేబర్ పార్టీ తరపున కీర్ స్టార్మర్‌ప్రధాని అభ్యర్థిగా ఉన్నారు. కన్జర్వేటివ్ పార్టీ ఓటమిపాలవడం 14 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. ఈ పార్టీకి బలమైన ప్రజాదరణ ఉన్నప్పటికీ గత కొన్నేళ్లుగా అంతర్గత అస్థిరతను ఎదుర్కొంది. తరచూ ప్రధానులు మారడం.. ప్రభుత్వ నిర్ణయాలపై సొంత నేతల నుంచి విమర్శలు వ్యక్తమవడం కన్జర్వేటివ్ పార్టీని చిక్కుల్లో పడేశాయి. ఇదే సమయంలో ప్రధాని రిషి సునాక్‌పైనా వ్యతిరేకత ఎదురైంది. ఎన్నికల ప్రచారంలో దీన్నే లేబర్ పార్టీ తమ అస్త్రంగా మలుచుకుంది. అస్థిర ప్రభుత్వాన్ని దించేయాలని బలంగా ప్రచారం చేసింది.

# వైఎస్సార్ 75వ జయంతి వేడుకలు:

## వైఎస్సార్ జిల్లాకు వైఎస్ జగన్



తాడేపల్లి, జులై 05 (తరణం బ్యూరో) : వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి వైఎస్సార్ జిల్లాలో పర్యటించనున్నారు. రేపటి నుంచి మూడు రోజులపాటు ఆయన జిల్లాలో పర్యటిస్తారని పార్టీ వర్గాలు శుక్రవారం ఉదయం వెల్లడించాయి.షెడ్యూల్ ప్రకారం.. శనివారం ఉదయం తాడేపల్లి నుంచి వైఎస్ జగన్ తన పర్యటనకు బయల్దేరతారు. తొలుత గన్నవరం నుంచి కడప ఎయిర్‌పోర్టు చేరుకుని అక్కడి నుంచి రోడ్డు మార్గంలో పులివెందుల వెళ్తారు. ఈ నెల 8వ తేదీన మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకల కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ నిర్ణయించిన సంగతి తెలిసిందే.

# తాపీ పట్టిన రాహుల్ గాంధీ




ఢిల్లీ: జులై 05. (తరణం బ్యూరో)కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కాసేపు తాపీమేస్త్రి అవతారం ఎత్తారు. భవన నిర్మాణ కార్మికులతో కలసి పార, తాపీ పట్టుకున్నారు. నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో సిమెంట్ లో నీళ్లుపోసి కలపడంతోపాటు తాపీతో మెట్ల నిర్మాణం చేపట్టారు.ఇందుకు సంబంధించిన వీడియో, ఫొటోలను కాంగ్రెస్ పార్టీ తమ అధికారిక 'ఎక్స్' ఖాతాలో పంచుకుంది. కార్మికులు తమ చేతులతో దేశాన్ని నిర్మిస్తున్నారని తెలిపింది. ఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ నగర్ లో కొందరు భవన నిర్మాణ కార్మికులను రాహుల్ గురువారం సాయంత్రం కలిశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాసేపు వారితో కలిసి భవన నిర్మాణ పనుల్లో పాలుపంచుకున్నారు

# విశాఖలో సందడి చేసిన కల్కి 'బుజ్జి'



(విశాఖపట్నం.జూలై05,తరణం ప్రతినిధి)పాత డెయిరీ ఫాం విశాఖ వ్యాలీ స్కూల్లో కల్కి సినిమాలో ప్రభాస్ నడిపిన 'బుజ్జి' సందడి చేసింది.ఈ వాహనాన్ని పాఠశాల మైదాన ప్రాంతంలో తిప్పుతూ పిల్లలకు అవగాహన కల్పించారు. వాహనాన్ని తిలకిస్తూ విద్యార్థులు కేరింతలు కొట్టారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఈశ్వరి ప్రభాకర్తో పాటు పలువురు ఉపాధ్యాయులు, స్కూలు సిబ్బంది పాల్గొన్నారు.

# మోదీ అంతరిక్షంలోకి వెళ్లే ముందు.. మణిపూర్ వెళ్లాలి'



ఢిల్లీ: జులై 05 (తరణం బ్యూరో)ప్రధానమంత్రి నరేంద్రమోదీపై కాంగ్రెస్ సీనియర్‌నేత జైరాం రమేష్ విమర్శలు గుప్పించారు. అంతరిక్షంలో వెళ్లే ముందు ప్రధాని మోదీ మణిపూర్ వెళ్లిరావాలని అన్నారు.2025లో భారత్ ప్రయోగించనున్న తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర 'గగన్ యాన్'లో ప్రధాని మోదీని పంపిస్తామని ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్ తెలిపినట్లు ఓ మీడియా సంస్థ నివేదికను వెల్లడించింది.దీనిపై జైరాం రమేష్ గురువారం 'ఎక్స్' వేదికగా విమర్శించారు. 'ప్రధాని మోదీ అంతరిక్షంలోకి వెళ్లేముందు. ఆయన మణిపూర్ రాష్ట్రానికి వెళ్లిరావాలి' అని అన్నారు.'ప్రధాని మోదీకి అనేక బాధ్యతలు ఉన్నప్పటికీ మానవ అంతరిక్ష యాత్ర కార్యక్రమం గగన్‌యాన్ అభివృద్ధిలో ఆయన్ను భాగస్వామిని చేయటంలో ఆసక్తిగా ఉన్నాం. ముఖ్యంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం వ్యోమగామి శిక్షణ అందించటంలో సహకరిస్తాం. అంతరిక్షంలోకి ప్రధానిని పంపించే సత్తా సాధిస్తే.. మనందరికీ చాలా గర్వంగా ఉంటుంది' అని సోమనాథ్ తెలిపినట్లు మీడియా నివేదికలో పేర్కొంది.

06.07_Thur-Tharanam 1-8.qxd 7/5/2024 6:42 PM Page 2



# పుట్టినరోజును సేవా మార్గంలో జరుపుకోవాలి

**-జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి**



కడప జూన్ 05(తరణం విలేకరి )జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి ఆధ్వర్యంలో శ్రీనివాసులు రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారి పిల్లలు చరణ్ సాయి, గంగాధర్ స్థానిక కడప రిమ్స్ హాస్పిటల్ నందు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారి పిల్లలైనటువంటి చరణ్ సాయి , గంగాధర్ మాట్లాడుతూ మా జీవితాల్లో ఎలాంటి ఆయుధాలు లేకపోయినా మా నాన్న ప్రేమ అభిమానం ఆప్యాయతలే మాకు నిజమైన ఆయుధాలుగా నిలిచాయి అని అలాంటి మా నాన్న పుట్టినరోజు ఘనంగా రిమ్స్ వద్ద 200 మంది పేదవారికి అన్నదానం చేసినందుకు ఎంతో ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ కనీసం సంవత్సరంలో తమ పుట్టినరోజు నాడైనా అనాధలకు నిరాశయులకి అభాగ్యులకి పేదవారికి ఇలాంటి సేవా కార్యక్రమాలతో ఆదుకోవాలని సంస్థ ప్రతినిధులు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్స్ అయినా అశోక్, విజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు , కమ్యూనిటీ సర్వీస్ ప్రోజెక్ట్ చేస్తున్నటువంటి విద్యార్థులు శివకుమార్, బాబుజి తదితరులు పాల్గొన్నారు.

# 2.83 లక్షల విలువైన మద్యం మరియు నాటుసారా ధ్వంసం.

**మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్**
**జి. ప్రసాద్ రెడ్డి, మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్**
**వి శ్రీనివాసులు.**






మదనపల్లి జులై 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అన్నమయ్య జిల్లాలో పలు పోలీసుస్టేషన్లు లో పట్టుబడ్డ అక్రమ మద్యం, నాటుసారా ను జిల్లా యస్పీ బి.కృష్ణా రావు, ఉత్తర్వులు మేరకు మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ జి. ప్రసాద్ రెడ్డి, మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శు క్రవారం ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా, మదనపల్లె సబ్ డివిజన్ పరిది లోని పలు పోలీసుస్టేషన్ లలో నమోదైన 59 కేసుల్లో సీజ్ చేసిన రూ. 2,83,050 వేల రూపాయలు విలువ చేసే 31.22 లీటర్ల మద్యం బాటిల్స్ ను మరియు 847.2 లీటర్ల నాటు సారాను మదనపల్లె పోలీసులు స్థానిక ఓల్డ్ బైపాస్ రోడ్డు కనుమలో గంగమ్మ గుడి దగ్గర శివారు ప్రాంతం లో ధ్వంసం చేయడం జరిగిందన్నారు. జిల్లా యస్పీ బి.కృష్ణా రావు ఆదేశాలు మేరకు మదనపల్లె ఎస్డిపిఓ జి.ప్రసాద రెడ్డి మరియు సెబీ ఈ.ఎస్. వి.శ్రీనివాసులు పర్యవేక్షణ లో ఆధ్వర్యంలో ధ్వంసం వాటిని ధ్వంసం చేయడం జరిగింది. 59 కేసుల లో సీజ్ చేసిన మద్యం మరియు నాటుసారా ను మదనపల్లె శివార్లలో డోజర్ ద్వారా నేల మట్టం చేశామన్నారు. ధ్వంసం చేసిన మద్యం మరియు నాటుసారా మొత్తం విలువ : 2,83,050 రూపాయలు ఉంటుందని తెలిపారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి శ్రీనివాసులు, మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ జి ప్రసాద్ రెడ్డి , మదనపల్లి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ యు. వలీ బాషా, నిమ్మనపల్లి ఎస్ ఐ లోకేష్, పెద్దమండ్యం ఎస్ ఐ చలపతి మరియు ఎస్ ఈ బి సిబ్బంది సమక్షంలో పలు కేసులలో పట్టుబడిన మద్యం ధ్వంసం చేయడమైనది. ఈ కార్యక్రమం లో స్థానిక ఎస్సైజ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రులు ఆనం, నారాయణలను కలిసిన కలెక్టర్ ఓ ఆనంద్

**నూతన కలెక్టర్‌కి జిల్లా అభివృద్ధిపై పలు**
**సూచనలు చేసిన మంత్రులు**





నెల్లూరు జూలై 5(తరణం బ్యూరో )రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరం సంతపేటలోని మంత్రి ఆనం క్యాంప్ కార్యాలయంలో... మంత్రులు రామనారాయణరెడ్డి, నారాయనలను కలెక్టర్‌ను కలిసి పూలమొక్క అందచేశారు. కొత్త కలెక్టర్‌కి...జిల్లా అభివృద్ధికి సంబంధించి పలు విషయాలపై మంత్రులు ఆనం, పొంగూరులు పలు సూచనలు చేశారు.

# ప్రజలు భయం నుంచి బయటకొచ్చారు...

**స్వేచ్ఛగా వ్యాపారస్తులు వ్యాపారాలు చేసుకోవచ్చు**
**బిల్డర్స్ రూల్స్ అతిక్రమించవద్దు**
**త్వరలోనే అందరితో కలిసి సమావేశమవుతా**
**ఖజానాలో ఒక్క పైసా లేదు**
**వచ్చే శనివారం ఇరిగేషన్ శాఖామంత్రితో**
**సోమశిల విజిట్ చేస్తాం**
**ఎమ్మెల్యేలతో సంప్రదించి అభివృద్ధి**
**పనులు చేపడుతాం**
**రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు**
**నారాయణ**
**రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం**
**రామ నారాయణ రెడ్డి**





నెల్లూరు జూలై 5(తరణం బ్యూరో )నెల్లూరు నగరం సంతపేటలోని మంత్రి ఆనం క్యాంప్ కార్యాలయంలో...రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర, జిల్లా అభివృద్ధి పనులపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు.అనంతరం రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతోమాట్లాడుతూ... సోమశిల డ్యాం వద్ద పలు పలు సమస్యలు, ఓ ఆలయం కూడా డ్యామేజ్ అయిందని...ఈ విషయాలను మంత్రి ఆనం నాతో చర్చించారన్నారు. ఇరిగేషన్ శాఖామంత్రిని ఆహ్వానించామని...ఆయన వచ్చే శనివారం విజిట్ కి వస్తామని చెప్పారన్నారు. ఆయన రాగానే ముగ్గరం కూర్చొని...అభివృద్ధి కార్యక్రమాలపై చర్చిస్తామని తెలిపారు. గత ఐదేళ్లుగా నెల్లూరులో ప్రజలతోపాటు చిరు వ్యాపారులు, పెద్ద పెద్ద వ్యాపారులు సైతం చేసుకునేందుకు భయపడుతుండేవారన్నారు. ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. వ్యాపారస్తులందరూ స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకోవచ్చని భరోసా కల్పించారు. అయితే నియమ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని కోరారు. ప్రధానంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు... గత ప్రభుత్వంలో నెల్లూరు, కడప జిల్లాల్లోని లేఅవుట్‌లలో చాలా అక్రమాలు జరిగాయని, వెంటనే వాటిపైన ఎంక్వైరీ కమిటీ వేయాలని చెప్పారని...ఆ విధంగానే విచారణ కమిటీని వేశామన్నారు. ఈస్ట్ గోదావరిలో టీడీఎస్ బాండ్లలో చాలా అక్రమాలు జరిగాయని... వాటన్నింటిపైన కూడా సీఎం చంద్రబాబు విచారణ చేపట్టాలని ఆదేశించారని...వాటికి కూడా ఎంక్వైరీ కమిటీలను వేయడం జరిగిందని...ఆ నివేదికలు వచ్చిన తరువాత వాటిపైన యాక్షన్ తీసుకోవడం జరుగుతుందన్నారు. త్వరలోనే బిల్డర్స్ అందరితో కలిసి సమావేశమై పలు విషయాలను చర్చిస్తామని చెప్పారు. బిల్డర్స్ మాత్రం ఎట్టి పరిస్థితిలో రూల్స్ అతిక్రమించవద్దని సూచించారు. ప్రజలందరూ ఒక భయంలో ఉండేవారని...తెలుగుదేశం ప్రభుత్వం రాగానే....భయాన్ని వీడి ప్రశాంతంగా ఉన్నారన్నారు. రాష్ట్ర ఖజానాలో ఒక్క పైసా లేదని...మున్సిపల్ శాఖలోనే రూ. 3.,500 కోట్లు కలెక్షన్ ఉంటే... మొత్తం సీఎఫ్ఎంఎస్‌కు తరలించారని...అక్కడ కూడా పైసా లేదన్నారు. ఇలాంటి సమస్యలను త్వరలోనే అధిగమించి...రాష్ట్ర, జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అందరి ఎమ్మెల్యేలతో సంప్రదించి మున్సిపాలిటీలు, నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులను చేపడుతామని మంత్రి నారాయణ తెలిపారు.

# ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని కలిసిన మంత్రి నారాయణ

**పొంగూరు నారాయణను శాలువాలతో**
**సత్కరించిన ఎమ్మెల్యే**
**త్వరలో జరగనున్న బారాషహీద్ రొట్టెల**
**పండుగపై సుదీర్ఘ**





నెల్లూరు జూలై 5(తరణం బ్యూరో )నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో... రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ భేటీ అయ్యారు. నెల్లూరు మాగుంట లేఅవుట్ లోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో... ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని మంత్రి నారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణకి ఎమ్మెల్యే స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం... మంత్రి నారాయణతో పలు విషయాలను శ్రీధర్‌రెడ్డి చర్చించారు. త్వరలో జగరనున్న నెల్లూరు బారా షహీద్ రొట్టెల పండుగపై సుదీర్ఘంగా చర్చించారు. మంత్రి వెంట...డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, పలువురు కార్పొరేటర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# రౌడీ రాజ్యాన్ని ప్రోత్సహిస్తూ పిన్నెల్లికి వత్తాసు పలకడం జగన్ కు తగదు

**పిన్నెల్లి కృష్ణాష్టమి పండుగకు ఉట్టి కొట్టలా**
**ఈవీఎం ను పగలగొట్టాడు**
**టిడిపి పై నిందారోపణలు మానుకోవాలి**
**టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి**




రాజంపేట.జూలై.5 (తరణం ప్రతినిధి)మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అమాయకుడు ఏమి కాదని ఆయన నియోజకవర్గంలో ఎన్నో అరాచకాలు చేసి ఏకంగా ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించి ఈవీఎంలను పగలగొట్టిన ఒక వీధి రౌడీ అని, కక్ష సాధింపు రాజకీయాలు వైసీపీకే చెందుతాయని, అది తెలుసుకొని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మాట్లాడాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రౌడీ రాజకీయాన్ని ప్రోత్సహించారని ఘాటైన విమర్శలు చేశారు. ఇందులో భాగంగా పిన్నెల్లి, కొడాలి నాని ,పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆర్కే రోజా ,అంబటి రాంబాబు లను రౌడీ రాజకీయం బృందంలో చేర్చుకొని రాష్ట్రంలో ఉన్నటువంటి జనసేన, టిడిపి నాయకులను హత్యలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేశారని దుయ్యపట్టారు. ఎదురు తిరిగిన వారిపై కేసులు బనాయించి వారిని ఆర్థికంగా దెబ్బ కొట్టి కోలుకో లేకుండా చేశారని ఆరోపించారు. కిషోర్ రెడ్డి అనే వ్యక్తి తెలుగుదేశం నాయకుల వాహనాన్ని గడ్డపారతో దాడి చేసి గడ్డపారను వాహనంలోకి దూర్చి హత్య చేసేందుకు ప్రయత్నించినప్పుడు శభాష్ కిషోర్ అని అతన్ని మళ్లీ మున్సిపల్ చైర్మన్గా చేసినప్పుడు నీ నీతి రాజకీయ ప్రసంగాలు ఏమయ్యాయని జగన్ పై ధ్వజమెత్తారు. పిఎండిసిలో ఏ గ్రేడ్ ఖనిజాన్ని సీ గ్రేడ్ గా చిత్రీకరించి కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. అన్ని బయటపడతాయనే ఉద్దేశంతో ఆ పత్రాలను కాల్చి వేయడమేమిటిని ప్రశ్నించారు. ఏ పాపం ఎరుగని చంద్రబాబు నాయుడుని అప్పటి రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడుని అన్యాయంగా జైలుకు పంపించి పైశాచికం ఆనందం పొందిన మీరు ఇప్పుడు పిన్నెల్లిని వెనకేసుకుని రావడం ఏమిటని దుయ్యపట్టారు. రాష్ట్రంలో 13 లక్షల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి అందులో మాత్రం రెండు లక్షల కోట్ల రూపాయల్ని [illegible]లకు ఖర్చుపెట్టి మిగిలిన 11 లక్షల కోట్ల రూపాయలను దోచుకున్నారని దమ్ముంటే దానిపై మాట్లాడాలని సమాధానం చెప్పాలని సవాలు విసిరారు. నెల్లూరుకు పోయి మాట్లాడడం కాదు దమ్ముంటే అసెంబ్లీకి పోయి ప్రజా సమస్యల కోసం ప్రజల కోసం మాట్లాడాలని సవాల్ విసిరారు. లేకుంటే కడపకు వచ్చి ధైర్యంగా మాట్లాడాలని తీవ్ర స్వరంతో విసిరారు. అయ్యన్నపాత్రుడు ఇంటి గోడ కూల్చినప్పుడు మీకు నీతి కనపడలేదని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో చేసిన అవినీతి రౌడీ రాజకీయాలను రౌడీ నాయకుల పేర్లు చెబుతూ పోతే చాంతాడంత ఉంటుందని తెలిపారు. ఇప్పటికైనా టిడిపి నాయకులు పైన బురద చల్లే ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. పిన్నెల్లి ఒక రౌడీ లాగా పోలింగ్ కేంద్రంలో ప్రవేశించి ఈ ఈవీఎం ను పగలగొడితే ఆయనపై ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారని, కూటమి ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని గుర్తుపెట్టు కోవాలని సూచించారు. గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో అవినీతి దౌర్జన్యాలకు నేడు చంద్రబాబు నాయుడు విమర్శించడం గబ్బిలాలు వేదమంత్రాలు వల్లించినట్లేనని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంకాయ గారి వెంకట నరసయ్య , చింతకాయ పల్లి ఎంపీటీసీ పెంచలయ్య, ధనుంజయ నాయుడు, చింత గింజలు సుబ్రహ్మణ్యం,రాము యాదవ్, పలుకూరి దత్తాత్రేయులు, తెలుగు మహిళ జిల్లా ఉపాధ్యక్షురా లు వాణి, కుంపిణీపురం నాయకులు చంద్ర, చందా సుబ్రహ్మణ్యం, ఇటుకల రమణ, ఎల్లంరాజుపల్లి శ్రీనివాసులరెడ్డి ఇంకా తదితర తెదేపా నాయకులు పాల్గొన్నారు

06.07_Thur-Tharanam 1-8.qxd 7/5/2024 6:42 PM Page 3



# మానసిక రోగి ని ఇంటికి చేర్చిన ఉదవుం కరంగల్ సామాజిక సంక్షేమ సంస్థ

**-ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన అలవాటు పడిన వ్యక్తి మళ్లీ కుటుంబంతో కలయిక.**
**-ఉదవుం కరంగల్ సామాజిక సంక్షేమ సంస్థ వ్యవస్థాపకుడు ఎస్ విద్యాకర్**



కడప జూలై 05 (తరణం బ్యూరో)ఉదవుం కరంగల్ అనేది 40 ఏళ్ల ఎన్జీవో సామాజిక సంక్షేమ సంస్థ, వీధుల్లో తిరుగుతున్న నిరుపేద మానసిక రోగులను రక్షించడానికి, పునరావాసం కల్పించడానికి వారి కుటుంబంతో తిరిగి చేర్చడానికి వారిని చేరవేస్తుంది. ఇప్పటివరకు అలాంటి 5300 మంది వ్యక్తులు రక్షించబడ్డారు అనిఉదవుం కరంగల్ సామాజిక సంక్షేమ సంస్థ సామాజిక కార్యకర్త శ్రీనివాసరావు అన్నారు. భారతదేశంలోని 23 రాష్ట్రాలకు తిరిగి కలిపామని 11 మంది విదేశీ పౌరులు యూఎస్ఏ, యూరప్ మొదలైన వారి కుటుంబాలకు తిరిగి చేర్చబడ్డారు అని అన్నారు.ఆంధ్రప్రదేశ్లోని కడప జిల్లాకు చెందిన సతీష్ కుమార్, 43 సంవత్సరాల వయస్సు, దీర్ఘకాలిక స్కిజోఫ్రెనిక్ మానసిక రోగి అని అతను తన కుటుంబంతో కలిసి ఇంట్లో నివసిస్తున్నప్పుడు పారిపోయే ధోరణిని ప్రదర్శించాడు. అతను కొన్ని రోజులుగా అప్పుడప్పుడు ఇంటి నుండి బయటకు వచ్చేవాడు అతనిని గుర్తించిన స్థానిక ప్రజలు అతన్ని తిరిగి తీసుకువచ్చారు అని అన్నారు.కడప జిల్లా రాజంపేటలో నివాసం ఉండే సతీష్ కుమార్ కుటుంబం మంచి నిష్ణాతులు. అతని తండ్రి రిటైర్డ్ సిబ్బంది అతనికి ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు, పవన్ కుమార్ , శ్రీకాంత్ ఇద్దరూ సాఫ్ట్వేర్ రంగంలో పనిచేస్తున్నారు.చివరిసారి, సేల్స్ ఎగ్జిక్యూటివ్ అయిన మిస్టర్ వివేకానందన్, తిరువళ్లూరు సమీపంలో తిరుగుతున్న వ్యక్తి గురించి మాకు సమాచారం అందించారు



. మా సామాజిక కార్యకర్త 2019 మే 30 న అతన్ని రక్షించారు. సతీష్ నుండి వచ్చిన చిట్కా ఆధారంగా, మేము కొన్ని రోజులలో అతని కుటుంబాన్ని గుర్తించగలిగాము అని 2019 జూన్ 10న అతనిని తిరిగి కుటుంబంతో కలిశారు. అతని తండ్రి. ఎన్. సుబ్బయ్య అతని తల్లి అమరావతి ఉదవుం కరంగల్ కు వచ్చి అతనిని సంతోషాలతో స్వీకరించారు అని అన్నారు. మళ్లీ 5 సంవత్సరాల తర్వాత, మా సామాజిక కార్యకర్త, అతనిని ఆశ్చర్యపరుస్తూ, శాంతి కాలనీ, అన్నానగర్, చెన్నై-40 సమీపంలో అదే వ్యక్తిని గుర్తించాడు. మా మునుపటి రికార్డులను సూచిస్తున్నప్పుడు, అతను మా ద్వారా రక్షించబడిన 2019లో కడప జిల్లాకు తిరిగి వచ్చిన మిస్టర్ సతీష్ కుమార్ అనే వ్యక్తి అని మేము కనుగొన్నాము.రక్షించే సమయంలో అతను సంబంధం లేకుండా మాట్లాడాడు పునరావాస ప్రక్రియలో ఉంచబడ్డాడు అని అతనికి మంచి ఆహారం , సౌకర్యవంతమైన వసతి అందించబడింది అని అన్నారు. అతను అవసరమైన మానసిక మందులను సూచించిన ఉదవుమ్ కరంగల్ కి అనుబంధంగా ఉన్న సైకియాట్రిస్టు సూచించబడ్డాడు అని అన్నారు.సతీష్ కుమార్ మునుపటి రికార్డుల ఆధారంగా ఉదవుం కరంగల్లో ని సామాజిక కార్యకర్తలు అతని తండ్రి సుబ్బయ్యను ఫోన్ నెంబర్ 8074985121 ద్వారా సంప్రదించారు, నిర్ధారణ పొందడానికి అతని ఫోటోను పంపారు. అతని తల్లిదండ్రులు వెంటనే 28 జూన్ 2024 జూన్ 28 చెన్నైలోని తిరువెర్కాడు వద్ద ఉన్న మా ఇంటికి చేరుకుని అతన్ని స్వీకరించారు అని అన్నారు.తమ కుమారుడు తమ కుటుంబంలో చేరడం పట్ల అతనితల్లిదండ్రులు తీవ్ర సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ సోదరుడిని రక్షించి, వైద్యం అందించి, సురక్షితంగా అప్పగించినందుకు ఉదవుం కరంగల్ వ్యవస్థాపకుడు ఎస్ విద్యాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఏదైనా ఇతర వివరాల కోసం దయచేసి శ్రీనివాసరావు, సామాజిక కార్యకర్త ఉదవుం కరంగల్ను ఫోన్ 9940188012. ఉదవుం కరంగల్ వ్యవస్థాపకుడు ఫోన్ నెంబర్9940188011 కు సంప్రదించండి అని అన్నారు.

# ఎమ్మెల్సీ రామచంద్రయ్యను మర్యాదపూర్వకంగా కలసిన మన్నెం చలపతిరావు నాయుడు



కడప జూలై 05 (తరణం విలేకరి)రామచంద్రయ్య ఎమ్మెల్సీగా ఎన్నికైన శుభ సందర్భంగాజిల్లా టీడీపీ కార్యదర్శి మన్నెం చలపతిరావు, ఇప్పర్ల నాగేంద్ర నాయుడు కొండాయపల్లె గ్రామ ప్రజలు పూల మాల వేసి అభినందనలు తెలియజేశారు.

# శ్రీ బాల త్రిపురా సుందరిదేవి అమ్మవారి కి ప్రత్యేక పూజలు.







నెల్లూరు జూలై 5(తరణం బ్యూరో )సైదాపురంలో కొలువై ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో శుక్రవారం రాహుకాల పూజలు జరిగాయి. అమ్మవారి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో మహిళలు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.ఉభయ దాతలుగా శిరీషా నాయుడు, చిరంజీవి వ్యవహరించారు.

# రైతుబజారు సమస్యలు పరిష్కరించాలి

**-గత ప్రభుత్వంలో విడుదలైన 25 లక్షల నిధులు ఏమయ్యాయి..?**
**-స్వీపర్ లేకుండా రైతు బజారా....?**
**-రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రకార్యదర్శి రవిశంకర్ రెడ్డి.**



కడప, చిన్న చౌక్, జులై-05-(తరణం విలేఖరి)-కడప జిల్లాకేంద్రం నడిబొడ్డునవున్న రైతుబజార్ లో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని రాకపా రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి విమర్శించారు.ఎక్కడచూసినా చెత్త, మురికివాసన కొడుతున్నదని రైతులు అనారోగ్యం పాలయ్యే పరిస్థితి ఉందని ఆయన అన్నారు. వీటిని నూతన ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. రవి శంకర్ రెడ్డి నేతృత్వంలోని రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి బృందం శుక్రవారం ఉదయం రైతుబజార్ పర్యటన నిర్వహించింది. ఈ సందర్భంగా రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రకార్యదర్శి రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ గతప్రభుత్వం రైతుబజార్



అభివృద్ధికోసం విడుదల చేసిన 25 లక్షల నిధులు దేనికోసం ఉపయోగించారో తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుబజార్లో ఎక్కడచూసినా చెత్త, చెదారముతో నిండిపోయి దుర్వాసన కొడుతున్నదని శుభ్రం చేయటంకోసం సంవత్సరం నుండి స్వీపర్ లేకపోవడం దారుణం అన్నారు. ఇంత పెద్ద రైతుబజార్ ను జాగ్రత్తగా చూసుకోవాల్సిన నిర్వాహకులు పట్టించుకోకపోవడం ఏమిటో అర్థం కావటం లేదన్నారు. రైతు మార్కెట్లో చేపల విక్రయ కేంద్రానికి గోడ అడ్డంగా ఉండటంవల్ల వ్యాపారాలు సరిగాలేవని వెంటనే అడ్డంగావున్న గోడను తొలగించాలని రైతులు వాపోయారు. వర్షంవస్తే పైకప్పు రేకులగుండా మొత్తం వర్షపునీరు షాపుల్లో పడుతున్నదని దీనివల్ల చాలా నష్టపోతున్నామని కొంతమంది రైతులు సమస్యలు మాదృష్టికి తీసుకొచ్చారని వీటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఆయన కోరారు.వీటన్నిటిపై సంబంధిత అధికారులతోపాటు నూతన ఎమ్మెల్యే దృష్టికికూడా తీసుకువెళమని ఈ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు రైతులకు తోడుగా ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ నగరకార్యదర్శి షేక్ మక్బూల్ భాష, కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మీదేవి, చాపల సుబ్బరాయుడు, బాల చెన్నయ్య, ట్రేడ్ యూనియన్ ఆర్ టి యు నాయకులు గంగన్న, రైతు నాయకులు మునిరెడ్డి, శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబం, సమాజం లో అమ్మాయిల పట్ల అవగాహన తోనే అపోహలు తొలగి పోతాయి.

**అడిషనల్ డిఏం అండ్ హెచ్ఓ డాక్టర్ రమేష్.**






మదనపల్లి జులై 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :క్రై మరియు పోర్డ్ సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న పూరి పదాయ్ దేస్ కి భళాయ్ ప్రచారంలో బాగంగా శుక్రవారం మదనపల్లి జిల్లా ఆసుపత్రి నందు అడిషనల్ డిఏం అండ్ హెచ్ఓ డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రమేష్ మాట్లాడుతూ అమ్మాయిలపట్ల కుటుంబంలో, సమాజంలో వుండే అపోహలు తొలగి పోవాలంటే, తల్లి తండ్రులకు అవగాహన అవసరం ఉందని తెలిపారు. ఈ కారణంగానే సెకండరీ విధ్యలోనే అమ్మాయిలను చదువు మాన్పించడం జరుగు తొందని పేర్కొన్నారు. కావున ముందుగా తల్లి తండ్రుల కు అవగాహన కావాలన్నారు. అప్పుడే ముఖ్యంగా అమ్మాయిలు ఇంటర్ పూర్తి చేసి ప్రొఫెషనల్ చదువులకు వెళ్లే అవకాశ ముందన్నారు. పోర్డ్ సంస్థ డైరెక్టర్ జిల్లా లలితమ్మ మాట్లాడుతూ పార్డ్, మరియు క్రై సంస్థలు పిల్లల హక్కుల పైన పనిచేస్తాయని, ముఖ్యంగా చదువుకు దూరమైన పిల్లల్ని తిరిగి బడిలో చేర్పించడం, ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడానికి ప్రభుత్వంతో అడ్వకేట్ చేయడం, నాణ్యమైన విద్య అందేటట్లు మరియు వీలైనంత వరకు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరేటట్లు, ప్రభుత్వం పిల్లలకోసం అమలు చేస్తున్న తల్లికి వందనం మొదలగు కార్యక్రమాల గురించి సమాజంలో అవగాహన కల్పించడం జరుగు తుందన్నారు. ముఖ్యంగా అమ్మాయిలపట్ల తల్లి తండ్రులలో వివక్షత లేని ఒక నూతన సమాజ నిర్మాణానికి మనందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని జూన్ ఇరవై నాలుగు నుండి ఆగష్టు పదిహేడు వరకు ఏడు వారాలు జాతీయ స్థాయిలో క్రై సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు అమ్మాయిల చదువును ప్రోత్స హించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రిచర్డ్, డా తేజస్వని, డా. హర్షితడా. హిమబిందు, డా. దుర్గ, మరియు పోర్డ్ సంస్థ సిబ్బంది రాధా రాణి, స్వర్ణ కుమారి, నరసింహా లు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

**సీఐటీయూ నాయకులు**

రాజంపేట. జూలై.5 (తరణం ప్రతినిధి) పెండింగులో ఉన్న మునిసిపల్ బదిలీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం పురపాలక కార్యాలయంలో మున్సిపల్ కార్మికులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని, సమ్మె కాలపు 16 రోజుల వేతనం ఇవ్వాలని, కార్మికులకు మెడికల్ బిల్లు అమలు చేయాలని అన్నారు. ఈపీఎఫ్, ఈఎస్ఐ ఏ స్థితిలో ఉందో తెలియజేయాలని కోరారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే బదిలీ కార్మికులకు మూడు నెలల నుంచి వేతనాలు రాలేదని ఆరోపించారు. అధికారులు నిర్లక్ష్యం వీడి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్



జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి రమణ, ప్రసాద్, సాలమ్మ, సురేష్, ప్రమీల, పెంచలయ్య, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

06.07_Thur-Tharanam 1-8.qxd 7/5/2024 6:42 PM Page 4



# 3వ సారి నేషనల్ డ్యాన్స్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ సాధించిన ఖాజీపేట విధ్యార్థులు

## -అభినందనలు తెలిపిన ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్.



కడప, చిన్న చౌక్, జులై -05-(తరణం విలేఖరి)-జులై 4వ తేదీ చెన్నైలోజరిగిన నేషనల్ డ్యాన్స్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ (చెన్నై) ను కడపజిల్లా ఖాజీపేట మండలంలోని యాత్రిక్ విక్టరీ ఫ్రమ్ వరల్డ్ ఆఫ్ డాన్స్ అకాడమీ విధ్యార్థులు 3వ సారి గెలుచుకొని సత్తాచాటారు.గెలిచినవారి వివరములు.1. యువకృష్ణ (బ్రోన్జె)-2. నవిత ( బ్రోన్జె)-3. ప్రసన్న బాబు (సిల్వర్)-4. సుమ సింధు (సిల్వర్)-5. హర్ష వర్ధన్ (గోల్డ్)-6. రిషి (బ్రోన్జె)-7. నిఖిలేష్-8. హనిష్-బాలివుడ్ స్టైల్ ఆండ్ లాటిన్ స్టైల్.మూడుసార్లు ఛాంపియన్ షిప్ ను గెలుచుకుని కడపజిల్లా కీర్తి పతాకను వినువీధుల్లో ఎగురవేసిన ఖాజీపేట విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్ అభినందనలు తెలియజేశారు.

# అధికారులు దృష్టికి వాటర్ సప్లై పైపులైన్లు సమస్య

## కొత్త పైపులైన్లు కు ఆమోదం

## ..వార్డు అధ్యక్షులు బొడ్డేడ మురళి



(అనకాపల్లి.జూలై 05,తరణం ప్రతినిధి)స్థానిక జీవీఎంసీ 80,వ వార్డు పాత 23వ వార్డు అధ్యక్షులు బొడ్డేడ మురళి చినరామస్వామి కోవెల వెనుక ఉన్న జీవీఎంసీ ఏర్పాటుచేసిన మినీ వాటర్ ట్యాంక్ నీటి కుళాయిల పైపులైన్లు దేవుడుతోట విల్లూరి అక్కయ్య నాయుడు గారి వీధి మొండెగూడెం విల్లూరి జోగి నాయుడు గారి వీధి పైపు లైన్లు పూర్తిగా పాడై ప్రజల వినియోగంలో లేకుండా పోవడం వల్ల నీటి సమస్య తీవ్రంగా ఉందని ఆ సమస్యను టిడిపి 80వ వార్డు అధ్యక్షులు బొడ్డేడ జోగినాయుడు దృష్టికి తీసుకువెళ్లగా సంబంధిత అధికారి ఏఈతో మాట్లాడి కొత్త పైపులైన్లు మంజూరు చేసి వెంటనే సమస్యను పరిష్కారం చేయవలసిందిగా ఆ ఏరియాలన్నీ తిరిగి ఏఈ కి సమస్యను జోగి నాయుడు చూపించి కొత్త టెండర్లు లో ఈ ఫైల్ మంజూరు చేసి ఈ ప్రాంత ప్రజల నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఏఈ కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు విల్లూరి రమణబాబు,బుద్ధ ఈశ్వరరావు సూరిశెట్టి రాముడు కాండ్రేగుల బుజ్జి కర్రి శివ దాడి త్రినాద్ డి చిన్నోడు మహిళలు పాల్గొన్నారు.

# గోపరాజు పల్లి లో డ్రైడే ఫ్రైడే

## -సూపర్ వైజర్ రవీంద్రనాథ్




పెండ్లిమర్రి జులై 05 ( తరణం విలేకరి) నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గోపరాజు పల్లి లో రవీంద్రనాథ్ సూపర్ వైజర్ ఆధ్వర్యంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఆశా వర్కర్ ద్వారా ప్రతి గృహమును సందర్శించి తొట్లలో నిలువ ఉన్న లార్వా తొలగించారు. నీరు నిలువ ఉన్న చోట అబేట్ ద్రావణం తో పిచికారి చేయించారు . మురికి కుంటల యందు ఆయిల్ బాల్స్ వేయించారు జ్వరం ఉన్న వారికి రక్త నమూనాలు సేకరించారు . దోమల ద్వారా వ్యాపించు వ్యాధులైన మలేరియా డెంగీ, చికెన్ గన్య, మెదడు వాపు పై మీటింగ్ ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సబ్ యూనిట్ ఆఫీసర్ మురళి, తౌఫిక్ అలీ సీ హెచ్ ఒ, సుబ్బారామయ్య హెల్త్ అసిస్టెంట్, మేరీ ఏ ఎన్ ఎమ్ గంగాదేవి, సుమలత, లక్ష్మి దేవి, భాగ్యమ్మ ఆశాలు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్త నీతూ రాజ్ హత్య సంచలనం..

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

నెల్లూరు జూలై 5(తరణం బ్యూరో )నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త నీతూ రాజ్ హత్య సంచలనం కలిగిస్తోంది..క్రియా శీలక కార్యకర్త హత్యకు గురి కావడంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు.నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో టిడిపి కార్యకర్త నీతూ రాజ్ హత్య సంచలనం కలిగిస్తోంది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని గెలిపించాలన్న కోడి కత్తితో నీతూ రాజ్ స్థానిక రామకోటయ్య నగర్ 30వ డివిజన్ లో నిరంతరం పనిచేశారు. ఈ క్రమంలో భాగంగా ఆయనను కొందరు కత్తులతో తెగ నరికి హత్య చేశారు. దీంతో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శుక్రవారం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ హత్య వెనుక వైకాపాకు చెందిన పలువురు ఉన్నారని మృతుడి సన్నిహితులు,బంధువులు,టిడిపి నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు.బాధిత కుటుంబానికి న్యాయం చేసేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.







# దళితునిపై దాడి చేసి బెదిరింపులకు పాల్పడు తున్న సురేష్ రెడ్డి ని అరెస్టు చేయాలి.

## దళిత హక్కుల పోరాట సమితి డిమాండ్.

మదనపల్లి జులై 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :సలాది జయకర్ అనే దళితుడి పై దాడికి పాల్పడమే కాకుండా, ఎస్సీ ఎస్టీ కేసు పెట్టిన జయకర్ పైన బెదిరింపులకు పాల్పడిన సురేష్ రెడ్డిని వెంటనే అదుపులోకి తీసుకొని వెంటనే రిమాండ్ కు పంపాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మంచాల హరికుమార్, మండెం సుధీర్ కుమార్ లు విచారణ అధికారిగా ఉన్న మదనపల్లి డిఎస్పీ ప్రసాద్ రెడ్డి ని కలిసి ఫిర్యాదు చేశారు. మదనపల్లి పట్టణంలోని దళిత హక్కుల పోరాట సమితి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మండెం సుధీర్ కుమార్ మాట్లాడుతూ 2024 మే 23వ తేదీన అన్నమయ్య జిల్లా ములకలచెరువు మండలం సెంట్రల్ స్కూల్ గ్రామం తిమ్మిరెడ్డి గారి పల్లెకు చెందిన దళితుడు సలాది జయకర్ బురకాయలకోట ఎంబిటి రోడ్డు లో తన స్నేహితులతో కలిసి నడుచు కుంటూ వస్తుండగా సెంట్రల్ స్కూల్ గ్రామం పెద్దమరువపల్లెకు చెందిన అగ్రకులస్తుడైన సురేష్ రెడ్డి తన ద్విచక్ర వాహనంలో అతివేగంగా ఎదురుగా వచ్చి సలాది జయకర్ ను ఢీకొట్టడం జరిగిందన్నారు. కళ్ళు కనబడలేదా నీకు అన్నందుకు సలాది జయకర్ పై సురేష్ రెడ్డి దాడి చేసి, కులం పేరుతో దూషించడం జరిగిందని తెలిపారు. 2024 మే 28న పోలీసులు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కేసు రిజిస్టర్ అయినప్పటికీ సురేష్ రెడ్డి భయపడ కుండా ఫిర్యాదు దారుడైన జయాకర్ అతని స్నేహితులను కుటుంబ సభ్యులను బెదిరిస్తు న్నాడని తెలిపారు. కావున సురేష్ రెడ్డి ని అరెస్ట్ చేసి బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని డీఎస్పీని కోరినట్లు తెలిపారు. డిఎస్పి దీనిపై సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మంచాల హరికుమార్, బీఎస్పీ పార్టీ తంబళ్లపల్లె నియోజకవర్గం అధ్యక్షుడు సోమశేఖర్, బాధితుడు జయకర్, నిజాముద్దీన్, చౌడప్ప, వెంకటరమణ, సుబ్బన్నలు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ ను సస్పెండ్ చేయకపోతే దశలవారిగా ఉద్యమం నిర్వహిస్తాం....

## పి.డి.ఎస్.యు, పిడిఎస్ఓ సంఘాలు హెచ్చరిక....

కర్నూల్ జులై 05తరణం బ్యూరో ఎమ్మిగనూరు లో ప్రభుత్వ ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తున్న సూపరిండెంట్ ఉద్యోగం నుండి రిలీవ్ చేయాలని పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు, పిడిఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్రబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక న్యూ డెమోక్రసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యం పేరుతో ప్రైవేటు క్లినిక్ ఏర్పాటు చేసుకొని గర్భిణీల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ పసిపిల్లల ప్రాణాలు తీస్తుందని భాదితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా డి.సి.హెచ్.ఎస్ అధికారులు విచారణకు వచ్చి మూడు రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు ఏలాంటి చర్యలు తీసుకోలేదు. భాదితుడి ఇచ్చిన ఫీర్యాదు ను స్వీకరించి పై స్థాయి అధికారులకు నివేదిక పంపి ఆపై చర్యలు తీసుకుంటామని చెప్పి వెళ్లిపోయారు. దీంతో ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ మాత్రం తన వైద్యం దోపిడీ మాత్రం ఆగడం లేదు. జిల్లా అధికారుల ఆదేశాలను పెడచెవిన పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు రోగులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఈ ప్రభుత్వ వైద్యురాలకు జిల్లాలో రాజకీయ బలం కూడ మెండుగా ఉన్నట్లు తెలుస్తోంది. రాజకీయ బలం అండదండలతో జిల్లా అధికారులను కూడ నోరెత్తకుండా చెయ్యడమే కాకుండా ఫీర్యాదు ను కూడ పక్కన పెట్టించే పరిస్థితిలు తీసుకువస్తున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గర్భిణీల, పసి పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వ వైద్యురాలు పై త్వరితగతిన విచారణ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో దశల వారీగా ఉద్యమాల చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రాజు,నరసింహ రెడ్డి, రాజేష్, ఇమ్రాన్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే సహకారంతో 14 వ వార్డు లో తాగు నీటి సమస్య లేకుండా చర్యలు.

## టిడిపి నాయకులు నాగూర్ వలి.

మదనపల్లె జులై 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారంతో పట్టణంలోని 14వ వార్డు ప్రజలకు తాగు నీటి సమస్య లేకుండా పైపులైను ఏర్పాటు చేయడం జరిగిందని టిడిపి నాయకులు నాగూర్ వలి పేర్కొన్నారు. ఇందులో భాగంగా రెండు రోజులుగా తానే స్వయంగా వార్డులో పనులను పర్యవేక్షించి శుక్రవారం పైపులైన్ ను పునరుద్ధరించడం జరిగిందన్నారు. దీనిపై నాగూర్ వలి ని స్థానిక ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు ఇష్టా నుసారం పైపులైను వేసుకోవడం ద్వారా స్థానిక ప్రజలు మంచినీరు సకాలంలో అందక ఇబ్బంది పడేవారన్నారు. మదనపల్లి ఎమ్మెల్యేగా షాజహాన్ బాషా విజయం సాధించిన అనంతరం ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయన వెంటనే మున్సిపల్ అధికారులకు సమస్యను పరిష్క రించాలని ఆదేశించా రన్నారు. దీంతో మున్సిపల్ అధికారులతో కలిసి ఎత్తు ప్రదేశం నుండి వార్డులోకి నీళ్లు వచ్చేవిధంగా పైపులైన్లను ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు వేరు కాదని, ప్రజలకు మంచి చేయడానికే తొలి ప్రాధాన్యత నిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పరితపించే నాయకుడని, అటువంటి వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండడం ప్రజల అదృష్టమని కొనియాడారు. నియోజక వర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా సత్వరమే పరిష్కరించడం ఆయన సమర్ధతకు నిదర్శన మన్నారు.



# రహదారిని పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ కు వినతి పత్రం

## కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి, జూలై 05 (తరణం ప్రతినిధి):శేరిలింంపల్లి నియోజకవర్గంలోనీ గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గలనేతాజీనగర్ కాలనీ కి అతి సమీపంలో నల్లగండ్ల చెరువు కట్ట మీద నుండి నల్లగండ్ల మెయిన్ రోడ్డు కి రహదారి ఉండేది. నల్లగండ్ల చెరువు కట్ట నిర్మాణంలో భాగంగా నేతాజీ నగర్, నల్లగండ్ల రహదారి పూర్తిగా మూసివేయడం జరుగుతుంది. ఇదే జరిగితే నగరంలో ఉన్న నేతాజీనగర్ కాలనీ ఎలాంటి రోడ్డు సౌకర్యం లేకుండా పోతుంది. ఈ సందర్భంగా నేతాజీనగర్ కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..నేతాజీనగర్ కాలనీ లేఅవుట్ లో చూపించిన విధంగా నేతాజీ నగర్ నల్లగండ్ల రహదారిని పునరుద్ధరించాలని అన్నారు. కాలనీలో ఉన్న బడుగు బలహీన వర్గాల వారు శ్రామికులు కార్మికులు అందరూ ఇదే మార్గాన్ని అనుసరించి తమ పనులను నిర్వహించు కుంటున్నారు. ఇప్పుడు ఈ రహదారిని చెరువు కట్ట నిర్మాణంలో భాగంగా మూసివేస్తే కాలనీ ప్రజలు ఇబ్బందులు పడతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే జగదీశ్వర్ గౌడ్ చెరువు కట్ట నిర్మిస్తున్న అపర్ణ సరోవర్ యాజమాన్యం వారు మా సమస్యను పరిశీలించి మాకు నేతాజీనగర్ కాలనీ నుండి నల్లగండ్ల వెళ్లే రహదారిని పునరుద్ధరించాలని ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ చొరవ తీసుకోవాలని నేతాజీ



నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో కే నరసింహ యాదవ్, రవి సింగ్ నాయక్, ఉపాధ్యక్షులు రాయుడు, లక్ష్మారెడ్డి, నరేందర్ గౌడ్, అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# టీ.రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాత విల్లేజ్ లో మొక్కలు నాటిన బీజేపీ నాయకులు



పఠాన్ చేరు, జూలై 05 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు టీ. రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపల్ పరిధిలో పాత విల్లేజ్ లో మొక్కలు నాటడం జరిగింది. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపు మేరకు సంగారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు సి.గోదావరి అంజి రెడ్డి సూచన మేరకు బొల్లారం మున్సిపల్ టౌన్ ప్రెసిడెంట్ కేజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి ఆదేశాల మేరకు శ్యామ ప్రసాద్ ముఖర్జీ కార్యక్రమాల సందర్భంగా జూలై 5, 6 తేదీలలో ప్రతి పోలింగ్ బూత్లో సామూహికంగా కనీసం 10 మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సీనియర్ నాయకులు టీ.రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని పాత బస్తిలో బీజేపీ నాయకులు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, సీనియర్ నాయకులు, భూత్ అధ్యక్షులు వసంత్, సమ్మయ్య, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

## సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు..శేఖర్ సగర



శేరిలింగంపల్లి, జూలై 05 (తరణం ప్రతినిధి):పర్యావరణ పరిరక్షణకు ప్రతి పౌరుడు మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ అలంపూర్ జోగులాంబ అమ్మవారి దేవాలయం నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేపట్టి 14వ రోజు గురువారం హైదరాబాద్ చేరుకున్న వనపర్తి వాస్తవ్యులు చీర్ల కృష్ణ సగర కు సంఘీభావం తెలియజేస్తూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఫిలింనగర్ పార్కులో మొక్కలు నాటి తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర లు కృష్ణ సగరకు మద్దతు తెలియజేశారు. వాతావరణ సమతుల్యత కోసం భవిష్యత్తు తరాలకు ఆక్సిజన్, మంచి నీరు, మంచి ఆహారం అందాలంటే పచ్చని చెట్లు విరివిగా పెంచాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా శేఖర్ సగర అభిప్రాయపడ్డారు. ఒకవైపు చెట్లను నరుకుతూ వాతావరణ కాలుష్యం పెరుగుదలకు కారణమవుతు న్న మనుషులే భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుకుంటున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్నటు వంటి కార్యక్రమాలకు తమ సంపూర్ణమైన మద్దతు ఉ ంటుందని వెల్లడించారు. కృష్ణ సగర చేపట్టిన పర్యావరణ అవగాహన పాదయాత్ర కార్యక్రమానికి తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆయన ప్రకటించారు. భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వాలు ప్రజా సంఘాలు తీసుకునే ఎలాంటి కార్య క్రమాలకైనా తాము సంపూర్ణ మైన మద్దతు తెలియజేస్తామ ని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామచంద్రయ్య సగర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణుసగర, ఫిలింనగర్ సగర సంఘం నాయకులు, మహిళలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ ఫోటో వీడియో గ్రాఫర్ల నూతన కార్యవర్గం



ఖానాపూర్ జులై 5(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఫోటో,వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఎన్నికలు స్థానిక లక్ష్మి వెంకటేశ్వరాలయంలో గౌరవ అధ్యక్షులు పడిగెల కాశినాథ్ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతామణి శ్రీనివాస కృష్ణ స్వామి, సీనియర్ ఫోటో గ్రాఫర్ గౌరీకర్ రాజు ల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యవర్గము జులై 2024-2026 వరకు ఎన్నికల నిర్వహకులు తెలిపారు అధ్యక్షులు గుగ్గిళ్లఎల్లయ్య, ఉపాధ్యక్షులు పెద్ది నర్సయ్య,ప్రధాన కార్యదర్శి బట్టు వరుణ్, కోశాధికారి : జంజిరాల రాజేష్, ప్రచార కార్యదర్శి : మదిరె సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ : ఎలిగేటి మల్లేష్, కోర్ కమిటీ అధ్యక్షులు : గంద్రత్ లవకుమార్ గా నియమితులయ్యారు. గత కార్యవర్గము నూతనంగా ఎన్నికైన సభ్యులకు సన్మానించి స్వీట్ లు పంచుకున్నారు ఈ కార్యక్రమం లో సభ్యులు తలారి సాయికుమార్, సొల్లు నవీన్,బి రాజ్ కుమార్,నాగరాజు, సంజయ్ , ఉమేష్, , రాజశేఖర్, రామ్ లక్ష్మన్ జి శేఖర్,రాకేశ్ తదితరులుహాజరైనారు

# జర్నలిస్టు మిత్రులారా...ఒక్క నిమిషం ఆలోచించండి..

## -డి.జె.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్

హైదరాబాద్ జూలై 05 (తరణం ప్రతినిధి)జర్నలిస్టు మిత్రులారా..ఒక్క నిమిషం ఆలోచించండి...జర్నలిస్టుల్లో మెజార్టీ పేదవర్గాల వారే, అలాంటప్పుడు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులో 50 శాతం రాయితీ అంటూ మనం ఆశగా ఎదురు చూడటం ఎందుకు? విద్యాహక్కు చట్టం2009 ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థల్లో 25 శాతం పేదవర్గాలు,ఆర్థికంగా వెనబడిన వర్గాలకు సీట్లు ఇవ్వాలనే చట్టం ఉన్నది. దీని ప్రకారం ప్రతీ ప్రైవేటు విద్యాసంస్థ వంద మంది విద్యార్థుల్లో 25 మంది పేద విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వాల్సిందే. మన జర్నలిస్టులంతా ఈ 50 శాతం రాయితీ అనే ఉత్తుత్తి జీవోలని నమ్మి, కొన్ని జర్నలిస్టు సంఘాలు చేస్తున్న ప్రచార హడావిడి మాయలో పడకుండా మనమంతా విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ఉ చిత విద్య అందుకుందాం. ఈ విషయంలో మొదటగా మీరు మీ పిల్లల విద్యాభ్యాసం కోసం ఎంచుకున్న విద్యాసంస్థ వద్దకు వెళ్ళి విద్యాహక్కు చట్టం ప్రకారం మా పిల్లలకు ఉచితంగా విద్య అందించండని తెలియజేయండి. ఇందుకు సంబంధించి మీ రేషన్ కార్డును జతచేయండి. ఒకవేళ వారు అంగీకరించకపోతే ఈ విషయం మీ పరిధిలోని మండల విద్యాధికారికి ఫిర్యాదు చేయండి. ఆ అధికారి కూడా పట్టించుకోకపోతే జిల్లా విద్యాధికారి, జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేయండి. అన్ని ఫిర్యాదులను జీరాక్స్ తీసుకుని అనంతరం న్యాయస్థానాల్లో రిట్ వేసి చట్టం అమలుకు ఆదేశాలిచ్చేలా



ప్రయత్నించాలి. ఇదంతా చట్టబద్ధంగా, ఎక్కడా వివాదాలకు, ఆర్గుమెంట్స్‌కు తావులేకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ప్రయత్నించి విజయం సాధించాలి. ఇలా చేస్తే మనతోపాటు మరింత పేద విద్యార్థులకు ఈ చట్టం ప్రకారం న్యాయం చేసినవారం అవుతాం. గమనించండి.

# బస్సులో మహిళకు పురుడు పోసిన కండక్టర్ అభినందించిన..ఏండి సజ్జనార్



శేరిలింగంపల్లి, జూలై 05 (తరణం ప్రతినిధి):టిజిఆర్టిసి ముసిరాబాద్ డిపోకు చెందిన సిబ్బంది మరోసారి మానవత్వం చాటుకున్నారు. హైదరాబాద్ కు చెందిన శ్వేతారత్నం అనే మహిళ ఆరాంఘర్ 1జెడ్ నంబర్ బస్సెక్కారు. బహదూర్ పూర్ వద్దకు రాగానే ఆమెకు పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. గమనించిన కండక్టర్ సరోజ మహిళా ప్రయాణికుల సాయంతో బస్సులోనే ప్రసవం చేయగా, పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. అనంతరం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారు. కండక్టర్ సమయస్ఫూర్తిని అంతా ప్రశంసిస్తున్నారు. అయితే విషయాన్ని తెలుసుకున్న ఆర్టీసీ ఎండీ సజ్జనార్..డ్రైవర్, కండక్టర్ సరోజతో పాటు మహిళా ప్రయాణికులను అభినందించారు. అప్రమత్తమై సకాలంలో స్పందించడం వల్లే తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు సేవాస్ఫూర్తిని ఆర్టీసీ సిబ్బంది చాటుతుండడం అభినందనీ యమనీ అన్నారు.

# శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలలో భాగంగా శంషుగూడ ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటి, ఎల్లమ్మ చెరువును సందర్శించిన..రవి కుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, జూలై 05 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ ఆల్విన్ కాలనీ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలలో భాగంగా ఏక్ పేడ్ మాకే నామ్ పేరుతో శంశిగూడ ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటడం, క్లీన్ ఇండియా, హెల్త్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఎల్లమ్మ చెరువును సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చుట్టుపక్కల కాలనీల డ్రైనేజీ చెరువులో కలవడం వల్ల విపరీతమైన దుర్గంధపు వాసన, చెరువు శుభ్రం చేయకపోవడం వలన గుర్రపు డెక్క తొలగించే మిషన్ ను పరిశీలించారు. చెత్త చేరడంతో సాయంత్రం దోమల వలన చుట్టుపక్కల కాలనీల ప్రజలు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు అని, అలాగే ఆగిపోయిన పైప్ లైన్ పనులు పూర్తి చేయాలని, మహంకాళి నగర్ లో కాలనీ రోడ్డుకు నిధులు మంజూరైన ఇంతవరకు పూర్తి చేయలేదని ఇలా పలు సమస్యలు స్థానిక కాలనీ వాసులు మా దృష్టికి తీసుకువచ్చారని, ప్రజల కోసం, ప్రజా సమస్యలపై పోరాడడాని. కి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలుపుతూ వీలైనంత త్వరలో సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చూస్తామని



హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, రామరాజు, మణి భూషణ్, నరేందర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, నర్సింగ్ యాదవ్, నరసింహ చారి, స్రవంతి, అరుణ్ కుమార్, కేశవులు, నర్సింగ్ రావు, భూపాల్ రెడ్డి, రఘు, గోపాల్ రావు, బాలు యాదవ్, సాయి, నరేష్, సురేష్, సుధాకర్, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాసులు, చాంద్, రాజు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

06.07_Thur-Tharanam 1-8.qxd 7/5/2024 6:42 PM Page 6



## ఫ్రైడే డ్రైడే సందర్భంగా పారి శుభ్రత



ఖానాపూర్ జులై 5(తరణం బ్యూరో ) పారిశుద్ధ్యంలో భాగంగా ఫ్రైడే డ్రైడే సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం లో శుక్రవారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో సిబ్బంది మానాల శంకర్ పారిశుద్ధ కార్మికులతో పట్టణంలోని పలు వీధుల్లో గల మురికి కాలువలను శుభ్రం చేయించారు ప్రతి శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ చైర్మన్ వైస్ చేర్మెన్ లు రాజురా సత్యం కావాలి సంతోష్ల ఆదేశాల మేరకు వివిధ వార్డుల్లో కౌన్సిలర్ తో పాటు ఈ కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ శాఖ పట్టణ ప్రజలు వారి ఇంటి పరిసరాల్లో చెత్త చెదారం నీటి నిల్వలను ముర్కి కాల్వ లను పరిశుభ్రం చేసుకోవాలని కోరుతున్నారు వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్త పడాలని కోరారు జరిగే పనుల్లో కార్మిక పారిశుద్ధ సిబ్బందికి ప్రాంతాలవారీగా విధులు నిర్వహించేలా సిబ్బంది మానల శంకర్ పర్యవేక్షించారు

## డి ఎస్సి అభ్యర్థులకు 3నెలల గడువు గ్రాడ్యుయేట్స్ ఎం ఎల్ సి తీన్మార్ మల్లన్న సిఎం రేవంత్ రెడ్డి కి లేఖ




నిర్మల్ జులై 5(తరణం బ్యూరో )డి ఎస్ సి అభ్యర్థుల కోరిక మేరకు పరీక్షను 3 నెలల పాటు వాయిదా వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి డి ఎస్ సి అభ్యర్థుల తరుపున గ్రాడ్యుయేషన్ ఏం ఎల్ సి తీన్మార్ మల్లన్న లేఖ రాశారు డిఎస్ సి అభ్యర్థుల వాదన సరైందేనని,వాల్ల డిమాండ్లు న్యాయ బద్ధంగా ఉన్నాయని,అభ్యర్థుల కోరిక మేరకు పరీక్ష వాయిదా వేయాలని లేఖలో పేర్కొన్నట్లు తీన్మార్ మల్లన్న తెలిపారు విద్యా వైద్య రంగాలతో పాటు నిరుద్యోగ తరఫున నిలుస్తామని తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్)తెలిపారు

## జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





నిర్మల్ జులై 5(తరణం బ్యూరో )జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జెడ్పీ పాలక వర్గం పదవీ కాలం పూర్తి కావడంతో కలెక్టర్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉ త్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి కలెక్టర్ జిల్లా పరిషత్ కార్యాలయానికి చేరుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈవో గోవింద్, ఇతర అధికారులు కలెక్టర్ కు స్వాగతం పలికి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యాలయ విభాగాల ను పరిశీలించి అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేశారు.

## చెరువులను కాపాడేందుకు ప్రత్యేక అధికారులు. .జెడ్ సి ఉపేందర్ రెడ్డి



శేరిలింగంపల్లి, జులై 05 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రకృతి సిద్ధమైన చెరువులను కాపాడేందుకు ప్రత్యేక అధికారు లను నియమించినట్లు శేరిలింగంపల్లి జోనల్ కమిషన ర్ ఉపేందర్ రెడ్డి వెల్లడించారు. ప్రత్యేక అధికారులు చెరువుల పర్యవేక్షణ కూడా చేస్తారని ఆయన తెలిపారు. చెరువుల స్థలాలు కబ్జాకు గురి కాకుండా చుట్టు పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆయన అధి కారులను ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికా రులు ఎప్పటికప్పుడు చెరువులపై పర్యవేక్షణ చేపట్టాల ని సూచించారు. శేరీలింగంపల్లి జోన్ పరిధిలో గల పలు ప్రాంతాలలో జోనల్ కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా చెరువులు, రహదారులు, డ్రైనేజీలను ఆయన పరిశీలించారు. చెరువు లలో మురుగునీరు చేరకుండా ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా చెరువుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. చెరువులలో మురుగునీరు చేరకుండా ప్రత్యేక డైవర్షన్ ఛానల్ ను ఏర్పాటు చేసి డ్రైనేజీ లోకి నీరు వెళ్లేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. శుభ్రమైన నీటితోనే చెరువులు కళకళలాడేలా పకడ్బందీ వ్యవస్థలను ఏర్పాటు చేస్తా మని ఆయన తెలిపారు. చెరువులు, కుంటలు, పరిస రాలలో నివసించే ప్రజలు వ్యర్థాలను వాటిలో వేయ వద్దని కోరారు. నిర్మాణ వ్యర్థాలు చెరువు పరిసరాలలో వేయకుండా పారిశుద్ధ పట్టణ ప్రణాళిక, ఇతర అధికా రులు ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండి కాలనీలు ముంపునకు గురికా కుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. రహదారులపై గుంతలను ఎప్పటికప్పుడు పూడ్చి వేసి ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ రెడ్డి, డిప్యూటీ ఇంజనీర్ నలిని, డాక్టర్ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ కి ఆత్మీయ వీడ్కోలు సన్మానం



పఠాన్ చేరు, జూలై 05 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ జిన్నారం ఎంపీపీ వీడ్కోలు సభ జిల్లా పరిషత్ కార్యాలయంలో చివరి ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభలో తెలంగాణ రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనరసింహ, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు లు జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ ని ఘనంగా శాల్వాతో సన్మానించి షీల్డ్ బహుకరించారు. ఈ సంధ్భంగా ఎంపీపీ మాట్లాడుతూ..ఐదు సంవత్సరాలు నన్ను ఎంపీపీ గా చేసిన ఎంపీటీసీలు జిన్నారం మండల గ్రామ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాని అన్నారు. ఎంపీపీ పదవిలో కొనసాగినన్ని రోజులు జిన్నారం మండల ప్రజల కొరకు మండల అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడ్డానని. నేను ఎంపీపీ గా నాలుగు సంవ్సరాలా ఆరు నెలలు ప్రతిపక్ష పార్టీలో ఉన్న పార్టీలకతీతంగా జిన్నారం మండల అభివృద్ధి కోసం కృషి చేశానని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు మరింత చేరువగా సంక్షేమ పథకాలు ప్రజలకు తీసుకెళ్లి ప్రజలకు లబ్ధి చేకూర్చేలా చేస్తామని అన్నారు. ఎంపీపీ పదవిలో ఉ న్నన్ని రోజులు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరిని కలుపుకొని ప్రజా సంక్షేమ పథకాల కోసమే పాటుపడ్డామని వ్యక్తిగత దూషణలకు వ్యక్తిగత పగ ప్రతికారాలకు ఎక్కడ తావునీయకుండా చూసుకున్నానని తెలిపారు. ఎంపీపీ పదవి కాలంలో ఉన్నన్ని రోజులు జిన్నారం మండలంలోని అధికారులు తనకు సహకారాలు అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఐదు సంవత్సరాలు ఎంపీపీగా కొనసాగించినందుకు ఎంపిటిసి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ పదవిలో ఐదు సంవత్సరాల పదవి కాలంలో అనేక ఆటుపోట్లు ఎదురుపడిన ఎక్కడ తగ్గకుండా ప్రజల శ్రేయస్సు కోసం జిన్నారం మండల అభివృద్ధి కోసం ముందుకు వెళ్లి మండలాన్ని మరింత అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, జిన్నారం ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా మండల ప్రజాపరిషత్ లపదవి కాలం స్పెషల్ ఆఫీసర్ల నియామకం



నిర్మల్ జులై 5(తరణం బ్యూరో ) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముగిసిన జిల్లా ప్రజా పరిషత్ మండల ప్రజా పరిషత్ పదవి కాలం తో పాలన దృశ్య నిర్మల్ జిల్లాకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పెషల్ అధికారి కాగా ఆమెఆధ్వర్యంలో స్పెషల్ అధికారులను మండలాల వారిగా నియమించారు జిల్లాకు చెందిన 18 మండలాల్లో ఖానాపూర్ మండలానికి బాబురావు సిపిఓ శుక్రవారం బాధ్యతలను సునీత సిబ్బంది చంద్రశేఖర్ నరసింహస్వామి మదన్మోహన్ గౌడ్ శ్రీధర్ సాగర్ తదితరుల తదితరుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు మిగతా నిర్మల్ ఆర్డీవో రత్న కళ్యాణి నిర్మల్ మండలం కాగా మిగతా వివిధ శాఖల జిల్లా అధికారులు గోవింద్ సోన్ మోహన్ సింగ్ లక్ష్మణ్ చందా గంగాధర్ సారంగాపూర్ శ్రీ కల మామడ విజయలక్ష్మి కడెం జీవీ నరసింహారెడ్డి పెంబి రాజేశ్వర్గౌడ్ దస్తురాబాద్ అభినవ్ ప్రసాద్ నర్సాపూర్ (జి )డి శంకర్ దిలావర్పూర్ పి శ్రీనివాస బాబు లోకేశ్వరం శ్రీనివాసరావు కుంటాల ఆర్డీవో కోమల్ రెడ్డి భైంసా మనోహర్ రావు కుబీర్ నందిని ముధోల్ మధుసూదన్ బాసర అఫ్రజ్ తానూర్ లకు నియమించినట్లు తెలిపారు గత మూడు నెలల క్రితం స్థానిక సంస్థల సర్పంచుల పదవి కాలం ముగిసిపోగా పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లుగా కొనసాగుతున్నారు ఇలా జిల్లా వ్యాప్తంగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిలంతా పదవి కాలం ముగియడంతో పూర్తిస్థాయి ప్రభుత్వ అధికారులచే పాలన కొనసాగనంది స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే వరకు పాలనపరంగా పూర్తిగా ప్రభుత్వ బాధ్యత తోనే నడవాల్సి ఉంది రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ శాఖ ప్రజా ప్రతినిధుల కాలం మరో నాలుగు నెలలు ఉంది రానున్న రోజుల్లో సర్పంచ్ ఎంపిటిసి ఎంపీపీ జడ్పిటిసి జిల్లాపరిషత్ ఎన్నికలు కొన్ని నెలల్లో నిర్వహించే అవకాశాలు ఉన్నాయి

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ సీఎం సమక్షంలో కాంగ్రెస్లో చేరిక



నిర్మల్ జులై 5(తరణం బ్యూరో ) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసిసి ఇంచార్జ్ దీపా మున్సి దాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈయనతో పాటు తెలంగాణలోని మరో ఐదుగురు ఎమ్మెల్సీలు సైతం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బి ఆర్ఎస్ కు భారీ షాక్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రముఖులంతా కాంగ్రెస్ పార్టీలో చేరడంతోభారీ షాక్ తగిలింది రెండుసార్లు మంత్రిగా చేసిన అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ముధోల్ మాజీ ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా పార్టీ అధ్యక్షులు విట్టల్ రెడ్డి సిర్పూర్ కాగజ్నగర్ మాజీ ఎమ్మెల్యే ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కోనేరు కోనప్ప మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ మాజీ ఎమ్ ఎల్ ఏ రేఖ శ్యాం నాయక్ గతంలోనే పార్టీలో చేరగా ఇటీవల తాజాగా దండ విట్టల్ పార్టీలో చేరడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరంగా బిఆర్ఎస్ కు భారీ గండి పడింది కాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న వీరు కూడా త్వరలో కాంగ్రెస్ లో చేరుతున్నట్లు పుకార్లు ఉన్నాయి ఏదేమైనా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను శాసించిన బి ఆర్ ఎస్ కు బారి గండి పడిందని పలువురు వ్యక్తానిస్తున్నారు

06.07_Thur-Tharanam 1-8.qxd 7/5/2024 6:42 PM Page 7



# ప్లాస్టిక్ వర్తకులు సమస్యలు పరిష్కరించండి

**:కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు**



(విశాఖపట్నం.జూలై05,తరణం ప్రతినిధి)విశాఖ దక్షిణ నియోజకవర్గం 35,వ వార్డులో వ్యాపారం చేస్తున్న ప్లాస్టిక్ వర్తకులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సమస్యలన్నీ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు గారి తెలియపరచుగా సమస్యలపై సానుకూలంగా స్పందించిన భాస్కరరావు అడిషనల్ కమిషనర్ వి సన్యాసిరావులు ని కలిసి వర్తకుల సమస్యలన్నీ విపులంగా వివరించడం జరిగినది దానికి సన్యాసిరావు స్పందించి సత్వరమే పరిష్కార దిశగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా వార్డ్ ప్రజలు 35,వ వార్డ్ కార్పొరేటర్ విల్లురి భాస్కరావు పని తీరుపై వ్యాపారులు ఆనందం వ్యక్తం చేశారు.

# విద్యాశాఖ మంత్రిని కలిసిన ఏబీవీపీ రాష్ట్రప్రతినిధి బృందం

**-ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున**

కడప జూలై 05 (తరణం బ్యూరో)అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నారా లోకేష్ ని కలిసి వినతి పత్రం ఇచ్చామని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శికోడూరు మల్లికార్జున అన్నారు.గత ఐదు సంవత్సరాలుగా విద్యా వ్యవస్థను గత ప్రభుత్వం భ్రష్టు పట్టించి విద్యార్థులకు విద్యను దూరం చేసిందని అమ్మ ఒడి పేరుతో, నాడు నేడు పేరుతో, వసతి దీవెన, విద్య దీవెన అంటూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ వారి జీవితాలలో చీకటిని నింపింది. జీవో నెంబర్ 77 ఉన్నత విద్య ఫీజు రియంబర్స్మెంట్ ఎత్తు వేస్తూ నిరుపేద విద్యార్థులు బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేయడమే కాదు విశ్వవిద్యాలయాలను సైతం రాజకీయ క్షేత్రాలుగా వాడుకున్న వైనం ఈ రాష్ట్రంలో దాపరించింది. విశ్వవిద్యాలయంలో ఉన్నటువంటి ఉపకులపత్తుల సైతం రాజకీయ మెప్పు పొందడం కోసం పార్టీ ఫౌండేషన్ డే అంటూ రాజకీయ నాయకుల యొక్క జన్మదినాలను విశ్వవిద్యాలయ కేంద్రంగా కేకులు కట్ చేస్తూ వీరంగం చేశారు. విద్యార్థులను పార్టీ ప్రోగ్రామ్స్ కు విక్షల విడిగా తరలిస్తూ వారిని ప్రోగ్రామ్స్ అటెండ్ కావాలని తప్పనిసరి నియమనిబంధనలను పెట్టేవారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ లో చదువుతున్నటువంటి విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టలేకపోవడం. నాడు నేడు పేర్లతో నూతన భవనాలు నిర్మిస్తామంటూ పేపర్లకు మాత్రమే పరిమితమైనటువంటి బిల్లులను తయారు చేస్తూ పార్టీకార్యకలాపాలకు వినియోగించినటువంటి దౌర్భాగ్యమైన పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొంది.ఎక్కడికి అక్కడ నాడు నేడు పేర్లతో విద్యభ్యాసం లేనటువంటి గ్రామస్థాయి లీడర్ కూడా నేను పార్టీ కార్యకర్తను అంటూ విద్యకు కేటాయించినటువంటి ధనాన్ని మొత్తం దుర్వినియోగం పరుస్తూ ఈ రాష్ట్రాన్ని రావణ



కాష్టంగా మార్చిన వైనం నిరుపేద విద్యార్థులు చూశారు.ఏపీఆర్జేసీ రాయలసీమ జిల్లాలలోని కేవలం ఒకే ఒక మహిళలజూనియర్ కళాశాలలో నియమించడం.దానికి సాక్షాత్తు విద్యాశాఖ మంత్రి అయినటువంటి వారు చైర్మన్ గా వ్యవహరించడం గత ప్రభుత్వం చేసినటువంటి నిర్లక్ష్యం చాలా బాధాకరమైనటువంటి విషయాలు ఈ రాష్ట్రంలో ఎప్పటికప్పుడు విద్యావ్యవస్థలో నెలకొన్నాయి. ఇకనైనా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యాశాఖ మంత్రివర్యులు అయినటువంటి నారా లోకేష్ గారికి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ప్రతినిధి బృందం కోరుతున్నాము అని అన్నారు.ఈ రాయలసీమ జిల్లాలలో అనేకమంది బడుగు బలహీన వర్గాల తల్లిదండ్రులు వారి వలస జీవనం పై ఆధారపడి జీవిస్తూ ఉంటారు. అందుకుగాను రీజనల్ హాస్టల్ లను కర్నూలు అనంతపురం కడప ఈ ఉమ్మడి జిల్లాలలో ఏర్పాటు చేయాలని మంత్రిని కోరామని అన్నారు.

# ఎంపీ దగ్గుబాటి పురంధ్రీశ్వరి ని సన్మానించిన నిమ్మరాజు చలపతిరావు

**-పాత్రికేయులకు రైల్వే పాసులు పునరుద్ధరించండి**

**చిన్న పత్రికలకు కేంద్ర ప్రభుత్వ ప్రకటనలివ్వండి**

**ఎంపీ పురంధ్రీశ్వరి కి నిమ్మరాజు వినతి**



విజయవాడ, జూలై 5 ( తరణం ప్రతినిధి)కరోనా కష్టకాలంలో రద్దయిన పాత్రికేయుల రైల్వే పాసుల పునరుద్ధరణకు కేంద్రం లో మీవంతుగా కృషి చేయాలని సీనియర్ పాత్రికేయుడు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఉమ్మడి రాష్ట్ర మాజీ కార్యదర్శి నిమ్మరాజు చలపతిరావు విజ్ఞప్తి చేశారు. రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలిగా లోక్ సభలో మాణ స్వీకారం అనంతరం ఢిల్లీ నుంచి విజయవాడ వచ్చిన మాజీ కేంద్ర మంత్రి దగ్గుబాటి పురంధ్రీశ్వరిని శుక్రవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సరైన ఆదాయ వనరులు లేక రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా అనేక పత్రికలు కొట్టుమిట్టాడుతున్నాయని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. చిన్న, మధ్య తరహా పత్రికల మనుగడ కోసం ముఖ్యమైన సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రకటనలు జారీ చేసేలా చూడాలని ఎంపీ పురంధ్రీశ్వరిని నిమ్మరాజు కోరారు.

# నామినేటెడ్ పదవుల జోరు

**కూటమి నేతలకు చిగురిస్తున్న ఆశలు**

**పార్టీ విజయం కోసం కష్టపడ్డ వారికి పదవుల్లో ప్రాధాన్యత**

**డిప్యూటీ సీఎంతో బేటి అయిన అతి కారి**

**తిరుపతి రాజంపేట అభ్యర్థుల గెలుపు కోసం కీలక పాత్ర పోషించిన జననేత**

సిద్ధవటం జూలై 5(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) రాష్ట్ర ప్రభుత్వం పార్టీ విజయం కోసం నాలుగు సంవత్సరాల వైసిపి ప్రభుత్వంలో ఇబ్బంది పడ్డ వారికి రాష్ట్రవ్యాప్తంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలని 8 తేదీ లోపల ఖాళీగా ఉన్న పదవుల వివరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం జిఏడిని ఆదేశించింది రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు అతికారికృష్ణ తిరుపతి,రాజంపేట అభ్యర్థుల విజయం కోసం కృషి చేసిన విషయం అందరికీ తెలిసిందే గురువారం రాత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో కలవడంపై కూటమినేతల్లో ఆనందం వ్యక్తం అవుతుంది జననేతగా ప్రజా ఆకర్షణ కలిగిన జనసేన నేత కృష్ణ ఎన్నికల్లో ప్రచారం మొదలుపెట్టిన ప్రతి పోలింగ్ బూతు నందు కూటమి అభ్యర్థులకు మెజార్టీ రావడం



నిరుపేదలను గుర్తించి వారికి ఆర్థికంగా ఆదుకోవడం కూటమి నేతలను అందరిని ఒకే తాటిపైకి తీసుకురావడం ఇవన్నీ కూడా రాష్ట్ర అధిష్టానం ఎప్పటికప్పుడు నివేదిక చెప్పుకోవడం కలిసి వచ్చే అంశమని పలువురు అభిప్రాయపడుతున్నారు రాష్ట్ర స్థాయిలో తగిన గుర్తింపు అధిష్టానం కేటాయిస్తే రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి సర్పంచ్ ఎలక్షన్లో విజయకేతనం తథ్యం కూటమి నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనా అధిష్టానం నిర్ణయాన్ని కట్టుబడి ఉంటామని అంటున్నారు

# టిడిపి మహిళలపై వైసిపి నాయకులు దాడి

రాజంపేట/ నందలూరు.జూన్.5 (తరణం ప్రతినిధి) అన్నమయ్య జిల్లానందలూరు పోలీస్ స్టేషన్ సమీపములో ఉన్నటువంటి ఎన్టీఆర్ కాలనీలో నివాసం ఉంటున్న టిడిపి మహిళ కార్యకర్తలు అయినటువంటి సుహాసిని, కాంతమ్మ లపై వైసిపి నాయకులైనటువంటి.బాబు,సుజాత సుబ్బరాయుడు లతోపాటు మరి కొంతమంది దాడి చేసినట్లు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు కాంతమ్మ సువాసినీలు మీడియాకు తెలిపారు. గత రెండు రోజుల క్రితం వీధిలోని డ్రైనేజీ కాలువ విషయమై మాకు వారికి స్వల్పపాటి ఘర్షణ చోటు చేసిందని తెలిపారు. మనసులో పెట్టుకొని శుక్రవారం మా ఇంట్లో ఎవరు లేని విషయాన్ని గ్రహించి ప్రత్యేకంగా లేపాక గ్రామం నుంచి వారి బంధువులును పిలిపించుకొని మాపై దాడికి



పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు జరిగిన సంఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి కేసు నమోదు చేస్తామని తెలిపారు.

# దేవాలయ కేంద్రంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగాలి



(అనకాపల్లి.జూలై05,తరణం ప్రతినిధి)దేవాలయ కేంద్రంగా వారం వారం భజన,ప్రతి పౌర్ణమికి సామూహిక హారతి,ఏకాదశి నాడు నగర సంకీర్తన ,ప్రతి రెండవ శనివారం సత్సంగం ఖశ్చతంగా జరుగుతూ ఉండాలని "సమరసత సేవా ఫౌండేషన్" మండల సంయోజకులు సూరాడ నూకరాజు అన్నారు.రాంబిల్లి మండలం కొత్తపేట శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో మండల సమావేశం జరిగింది. గ్రామాలు బాగుండాలంటే దేవాలయాలు బాగుండాలని,దేవాలయాలలో నిత్యం ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతూ ఉండాలన్నారు.ఎలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు,సంయోజకులు చింతకాయలు గగన్ ధర్మాన గోవిందరెడ్డి కుమార్,చక్రవర్తి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్ తెగిపడి 3 గొర్రెలు మృతి.



కమలాపురం, జూలై 5(తరణం విలేకరి) విద్యుత్ లైన్ తెగి గొర్రెల మందపై పడడంతో మూడు గొర్రెలు మృతువాత పడిన ఘటన వీరపునాయుని పల్లె మండలం కొమ్మది గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది.కొమ్మది గ్రామ పరిధిలోనికొత్త మిద్దె చిన్నారాములయ్య తమ ఇంటి వద్ద ఉన్న దొడ్డిపై ఒక్కసారిగా విద్యుత్ వైర్లు తెగిపడడంతో మూడు మృత్యువాత పడ్డాయి. మరికొన్ని గొర్రెల గాయాలు అయ్యాయి. విద్యుత్ షాక్ తో సుమారు లక్ష రూపాయలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం తగు నష్టపరియం చెల్లించాలని బాధితుడు కోరారు

# కౌమార దశలో ప్రత్యేక జాగ్రత్తలు తప్పనిసరి




కమలాపురం, జూలై 5(తరణం విలేఖరి)కౌమార దశలో బాలబాలికలు జాగ్రత్తలు పాటిస్తే భవిష్యత్తు సాఫీగా సాగుతుందని డాక్టర్ శంకర శిరీష పేర్కొన్నారు.శుక్రవారం చింతకొమ్మదిన్నె లోని జిల్లా పరిషత్ హైస్కూల్లో లో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివశంకర హాస్పిటల్ సహకారంతో బాలికలకు కౌమార దశలో వచ్చు మార్పుల గురించి డాక్టర్ శంకర శిరీష వివరించారు. విద్యార్థినులకు ఆరోగ్యం, సమాజపరంగా వివిధ దశల్లో ఎదురయ్యే సమస్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో శివ బాబు గారు ఆర్థోపెడిక్ డాక్టర్,హెచ్ఎం శోభారాణి, ఉపాధ్యక్షులు షీలా మేడం, ఏకలవ్య ఫౌండేషన్ సుదర్శన్ పాల్గొన్నారు

06.07_Thur-Tharanam 1-8.qxd 7/5/2024 6:42 PM Page 8



# మెరుగైన భవిష్యత్తు నిర్మించడానికి!... సహకార సంఘాలు పునాది లాంటివి

## సహకార సంఘాల ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలి

## జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

అన్నమయ్య జూలై 5 (తరణం బ్యూరో)మెరుగైన భవిష్యత్తు నిర్మించడానికి సహకార సంఘాలు పునాది లాంటివని... జిల్లాలో సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.నేడు 102వ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకుని... శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో అధికారులతో కలిసి అంతర్జాతీయ సహకార దినోత్సవం ప్రచార గోడపత్రికలను జేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ఈ నెల 6న జిల్లాలో ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు "సర్వ మానవాళి ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో సహకార సంఘాలు" అనే నినాదంతో అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని జరుపుతున్నట్లు పేర్కొన్నారు. 2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అమలు చేయడానికి చర్యలను వేగవంతం చేయడం, స్థిరమైన భవిష్యత్తును నిర్మించడంలో ప్రస్తుత మరియు చారిత్రక సహకారాన్ని ప్రదర్శించడానికి సహకార సంస్థలకు అవకాశం ఉందన్నారు. సమాజంలో సామాజిక, ఆర్థిక మరియు పర్యావరణ ప్రభావాన్ని సృష్టించి సామర్థ్యాన్ని పెంపొందించడంలో



సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని... మెరుగైన భవిష్యత్తు నిర్మించడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని ముందుకు వెళ్లాలని జేసి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి గురుప్రకాష్ రావు, జిఎస్డబ్ల్యూఎస్ అధికారి లక్ష్మీపతి, ప్రొద్దుటూరు సిటిసి ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, సహకార శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన కలెక్టర్ గా లోతేటి శివశంకర్ నేడు బాధ్యతల స్వీకరణ



కడప, జులై 5 (తరణం బ్యూరో) : వైయస్సార్ జిల్లా నూతన కలెక్టర్ గా లోతేటి శివశంకర్ శనివారం బాధ్యతలు స్వీకరించనున్నారు. జిల్లా అధికారిక సమాచారం మేరకు.. శనివారం ఉదయం 10.45 గంటలకు జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు లోతేటి శివశంకర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించనున్నారు.

# శ్రీవారి ఆలయంలో జూలై 9న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



కడప జూలై 5 (తరణం విలేఖరి)తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జూలై 9న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. జూలై 16వ తేదీన ఆణివార ఆస్థానం సందర్భంగా ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే తిరుమంజనం కార్యక్రమం సుమారు 5 గంటలపాటు కొనసాగనుంది. తిరుమంజనం కార్యక్రమం అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు ఆలయ అర్చకులు ఆగమోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు.అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు.తిరుమంజనం కారణంగా మంగళవారంనాడు నిర్వహించే అష్టదళపాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది.ఈ కార్యక్రమంలో టీటీడీ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పాల్గొంటారు.

# హెల్మెట్ ధరించండి - సురక్షితంగా గమ్యాన్ని చేరండి

కడప, జూలై 5 (తరణం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు, కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి- జి శ్రీదేవి ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి- ఎస్. బాబా ఫక్రుద్దీన్ న్యాయ సేవా సదన్ కడప నందు "ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగించడంపై హైకోర్టు డబ్ల్యూపి. పిల్ నంబర్:116/2024లో ఆదేశాలు జారీ చేసింది మొదలగు అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్మెట్ ధరించండి సురక్షితంగా గమ్యాన్ని చేరండి, హెల్మెట్ వాడకం సురక్షితం, హెల్మెట్ వాడకపోవడం చట్టరీత్యా నేరము, మనల్ని మన కుటుంబాన్ని రక్షించుకోవాలి అంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలి, మనము హెల్మెట్ వాడి నలుగురికి ఆదర్శంగా ఉండాలి, ఐ ఎస్ ఐ మార్క్ గల నాణ్యమైన హెల్మెట్లను వాడాలి, హెల్మెట్ ధరించడం పై అవగాహన పెంచుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పురుషుల మరియు మహిళల కేంద్రకారాగార సూపరింటెండెంట్లు, డిస్టిక్ సబ్ జైల్ ఆఫీసర్, న్యాయవాదులు,



పోలీసులు, పారా లీగల్ వాలంటరీలు, ఎన్జీవోలు, వైద్యాధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఇబ్బంది పడుతున్న చింతరాజుపల్లి వాసులు

## - సంతోషం మూన్నాళ్ళ ముచ్చటగా మారే
## - ఫేషియల్ పడక అవస్థలు పడుతున్న ఉద్యోగులు
## - అధికారుల స్పందించి చర్యలు చేపట్టాలన్న గ్రామస్తులు

ఒంటిమిట్ట జూలై 5 తరణం విలేఖరి గత కొన్ని సంవత్సరాలుగా సిగ్నల్ లేక బయట ప్రపంచంతో బాంధవ్యాలు లేకపోతున్న తరుణంలో గత రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వం వారి జియో టవర్ ను ఏర్పాటు చేశారు. కానీ వారి ఆశలు మూడునాళ్ళ ముచ్చటగా మారాయని అన్నారు. గత మూడు రోజుల నుండి జియో టవర్ పనిచేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ టవర్ పరిధిలో దాదాపు ఏడు గ్రామాల ప్రజలు జీవనాన్ని కొనసాగిస్తూ ఉన్నారు. అత్యవసర సమయాల్లో కూడా విషయాన్ని బయట ప్రపంచంతో తెలపడానికి వీలు లేకుండా ఉందని అన్నారు. ఈ టవర్ పరిధిలో ఒక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రతి గ్రామానికి ఒక ప్రాథమిక పాఠశాల, ఒక సచివాలయము ఉన్నాయి. ఇక్కడికి పని చేయడానికి వస్తున్న ఉద్యోగస్తులు ముఖ ధ్రువీకరణ



హాజరువేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిదీ యాప్ ల తోనే సమైక్య జీవనాన్ని గడుపుతూ ఉన్నామని అన్నారు. విద్యార్థులకు హాజరువేయాలన్నా, మరుగుదొడ్ల ఫోటోలను తీయాలన్నా, మధ్యాహ్న భోజనానికి సంబంధించిన ఫోటోలు తీయాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నామని అన్నారు. ఈ విధమైన ఫోటోలను అప్లోడ్ చేయడానికి చేనువారిపల్లి వద్దకు రావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సత్వరమే స్పందించి జియో టవర్ ను రిపేర్ చేయించాలని కోరుతున్నారు.

# ప్రభుత్వం మారినా వైసిపి నాయకుల తీరు మారడం లేదు.

## ప్రజలను మరోసారి మోసం చేసేందుకు పెద్ద ఓబులేసు పన్నాగం.
## సంబంధం లేని భూమిలో ప్లాట్లను విక్రయించేందుకు సిద్ధం.

మదనపల్లి జులై 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) వైసిపి నాయకుడుగా చలామణి అవుతూ గతంలో బి.కొత్త కోట పట్టణం బెంగళూరు రోడ్డులోని విలువైన భూమిలో చవకగా ప్లాట్లు వేసి తక్కువ రేటుకే ఇస్తానని చెప్పి అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేసి మోసం చేసిన బి.కొత్తకోట పట్టణానికి చెందిన దేరంగుల పెద్ద ఓబులేసు మరోసారి ఇదే భూ మోసానికి సిద్ధమయ్యారు. వివరాల్లోకి వెళితే బీరంగిరోడ్డులోని 245/1 సర్వే నంబరులో 21.66 ఎకరాల సెటిల్మెంట్ భూమి ఉంది.ఈ భూమికి 13 మంది యజమానులు ఉన్నారు.అయితే గతంలో పెద్ద ఓబులేసు ఈ భూమి తనదని, ఇందులో ప్లాట్లను రూ.3 రూ.4 వేలకే కేటాయిస్తానని చెప్పడంతో వందలాది మంది డబ్బు చెల్లించారు. గత విజయ దశమి రోజు ప్లాట్లను కేటాయిస్తానని పెద్ద ఎత్తున వైసీపీ నాయకుల ఫోటోలతో బ్యానర్లను ఏర్పాటు చేయించాడు. డబ్బు చెల్లించిన వారు భూమి వద్దకు చేరుకొన్నాక భూమికి పెద్ద ఓబులేసుకు ఎలాంటి సంభంధం లేదని అసలు విషయం తెలిసింది. దీంతో వంద మందికిపైగా బాధితులు అప్పటి తహసీల్దారుని కలిసి తమగోడు చెప్పు కోవడంతో తహసీల్దారు వాస్తవ విషయాన్ని బాధితులకు వివరించారు. ప్లాట్లు ఇస్తానని డబ్బు వసూలు చేసిన దేరంగుల ఓబులేశుకు సర్వే నంబర్ 245/1లో సెంటు స్థలం కూడా లేదని అప్పటి తహసిల్దార్ స్పష్టం చేశారు. అప్పుడే అసలు భూయజ మానులు పోలీస్ కంప్లైంట్ ఇవ్వడంతో పోలీసులు కేసు కట్టి రిమాండుకు పంపారు.ప్రస్తుతం పెద్ద ఓబులేసు బెయిల్ మీద బయటకు వచ్చి తిరిగి శుక్రవారం మరోసారి వందల మందితో వచ్చి అదే స్థలంలో సర్వే చేసి రాళ్లు నాటి సైట్లు నంబర్లు వేసి బాధితులకు కేటాయిస్తానని భూమి కొన్నవారిని పిలిచి చూపించడంతో అసలు భూయజమానులు న్యాయం కోసం పోలీస్ వారిని ఆశ్రయించారు. అధికారులు ఆయనకు ఎటువంటి సంబంధం లేదని తేల్చిన భూమిలో మరోసారి ఇలా చేస్తుండడం ప్రజలను మోసం చేసేందుకేనని వారు వాపోతున్నారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు తన ఇష్టానుసారం వ్యవహరించాడని, ప్రస్తుతం ఎన్డీయే కూటమికి చెందిన ప్రభుత్వం అధికారంలో ఉందని ఇప్పటికైనా అధికారులు పెద్ద ఓబులేసు ఆటకట్టించి అమాయక ప్రజలను, అసలు భూయజమానులను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పోలీసులు మరియు రెవిన్యూ అధికారులు ఇలాంటి భూకబ్జాలు, దౌర్జన్యాలను అరికట్టాలని, ఇటువంటి మాయగాళ్లపై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.ఈ విషయంపై సీఐ సూర్యనారాయణ వివరణ కోరగా దేరంగుల పెద్ద ఓబులేసుపై ఫిర్యాదు వచ్చిన మాట వాస్తవమేని ఈ అంశాన్ని రెవెన్యూ వారికి పంపించడం జరిగిందని సీఐ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్లాట్లను విక్రయించి సామాన్యులను

# మహిళలు, బాలికల మిస్సింగ్ కేసులను అత్యధిక ప్రాధాన్యతతో విచారణ వేగవంతం చేయాలి

## రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలి..అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే రిమాండ్ కు తరలించాలి
## గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా
## గంజాయి కేసుల్లో పరారీలో ఉన్న నేరస్థులను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక టీముల ఏర్పాటు
## సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్.పి శ్రీ సిద్దార్థ్ కౌశల్

కడప జులై 5 (తరణం క్రైమ్ రిపోర్టర్) మహిళలు, బాలికల మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అత్యధిక ప్రాధాన్యత తో వాటిని విచారించి అదృశ్యమైన వారి జాడ తెలుసుకుని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చాలని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ పోలీస్ అధికారుల ను ఆదేశించారు. శుక్రవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ అదృశ్యమైన వారి ఆచూకీ కనుగొనేందుకు ప్రత్యేక టీమ్ లు రాష్ట్ర, దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లి విచారించాలని ఆదేశించారు. గంజాయి నిర్మూలనకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక మేరకు పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గంజాయి రవాణా, విక్రయాలపై ఉక్కు పాదం మోపాలని ఎస్.పి ఆదేశించారు. గంజాయి కేసుల్లో పాత నేరస్థులపై నిఘా ఉంచాలని,




పరారీలో ఉన్న నేరస్థులను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలని ఆదేశించారు. ఎర్ర చందనం అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు చేపట్టడంతో పాటు నిఘా పెంచాలన్నారు. దొంగతనాల నిరోధానికి గస్తీ ముమ్మరం చేయాలని ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్లను అమలు చేసేందుకు చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) లోసారి సుధాకర్, జిల్లాలోని డి.ఎస్.పి లు, సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.